THE ANDHRA PATRIKA-MADRAS

సిద్ధముగ నున్నవి! సిద్ధముగ నున్నవి!
రా జూ - పే ద్దా
(మార్క్ ట్వేన్) వెల రు 2-0-0
అనువాదం నండూరి రామమోహనరావు
ఆంధ్ర గ్రంథమాల, పోస్టు బాక్సు 212, మద్రాసు-1

ఆంధ్రపత్రిక

318272

శ్రీ మద్భగవద్గీత
వ్యాఖ్యాన కర్త:
శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు
అరవ ముద్రణము
వెల రు. 4-0-0 పోస్టేజి రు. 0-10-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1

Regd. No. M, 1118 సంపుటం 39 సంచిక 111 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. సోమవారం 21-7-1952 వెల 1 అణా. హోలీ 0-1-2.

కశ్మీర్ సమస్య పై ఢిల్లీ సమాలోచనలు తుదిఘట్టానికి వచ్చినసూచన

హైద్రాబాదులో నిరుద్యోగ నివారణకు కృషి

పరిస్థితి పరిశీలించి పరిష్కారమార్గం సూచించేందుకు శాసనసభ్యులసంఘంఏర్పాటు

(స్వ కీ య వి లే ఖ రి)

హైదరాబాదు, జులై 19: ఈ రాష్ట్రంలోని బస్తీలలోనూ, గ్రామాలలోనూ నిరుద్యోగ పరిస్థితినీ, జీతాలు చాలని ఉద్యోగుల పరిస్థితినీ పరిశీలించేందుకూ, వీటి నివారణ నిరోధాలకు సాధన మార్గాలు సూచించేందుకూ శాసనసభ నిన్న ఒక సంఘమును ఏర్పాటు చేసింది.

ఈ సంఘంలో శాసన సభలోని అన్ని పక్షాలకు చెందిన ఈరిగురు మంది సభ్యులు: కొండా లక్ష్మణ్, జి. రాజారాం, ఎల్. కె. ప్రాఫ్, వీరేంద్రపాటిల్, రతన్‌లాల్ కొఠారీ, వి. జి. దేశపాండే, అన్నాజీ రావు గవాసే, బి. జి. దేశముఖ్, రాజమణిదేవి, షాజహాన్ బేగం. కార్మిక మంత్రి వి. బి. రాజారాం గారు అధ్యక్షులు.

ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణ రావుగారు ఈ సంఘ నియామకానికి ఒక తీర్మానం ప్రతిపాదిస్తూ ఇల్లా అన్నారు: హైదరాబాదు సీనను రద్దు చేయడంవల్ల, ప్రభుత్వ శాఖలు కొన్ని టిలోనూ, ఇతర రాష్ట్రాలు కొందరిని తీసి వేయడంఅనివార్యం అయినందున రాష్ట్రంలో నిరుద్యోగం ఎక్కువ అయింది. ఈ పరిస్థితి ఇట్లాగేవుంటే ఆర్థిక విషమావస్థ సంభవిస్తుంది. ఈ బ్రహ్మాండమైన సమస్యను ప్రజా ప్రతినిధులతో డ్వాటులేకుండా ప్రభుత్వం ఒక్కటే పరిష్కరించ జాలదు.

ప్రత్యేక శిస్తులబిల్లుకు ఆమోదం

శాసన సభ నిన్న ప్రత్యేక శిస్తుల బిల్లును, దవార్ హుస్సేన్ సవరణతో సహా ఆమోదించింది.

ఉస్మానియా నిబంధనావళి సవరణసంఘ నివేదిక

ఉస్మానియా విశ్వవిద్యాలయ నిబంధనావళిని సవరించేందుకూ, భాషా విభాగాన్ని పరిశీలించేందుకూ సెనేటు నియమించిన ఉపసంఘ నివేదిక రియాలైనదనీ ఈపారి సెనేటు సమావేశమైనప్పుడు దీనిని సవరించడమవుతుందనీ ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణరావుగారు నిన్న శాసన సభలో జి. హనుమంతరావు (పి. డి. ఎఫ్.) గారి ప్రశ్నకు ప్రత్యుత్తరమిచ్చారు. ఉస్మానియాను కేంద్రాధీనం చేసే విషయమై సంప్రతింపుల దృష్ట్యా ఈ నిషేధకను ఆపివుంచారన్నది అబద్ధమన్నారు. మతిబోధ శాఖను 1949లో ఎత్తివేశారనీ, రాజ్యాంగంలో మతిబోధ నిషేధించారనీ, మత, సంస్కృతులశాఖ ఆధ్వర్యానమతిబోధజరగదనీ, తత్వశాస్త్రం, సంస్కృతి, కళ, వాఙ్మయము విటితో మతిముపకుగల సంబంధముమాత్రం ఈ శాఖ ఆధ్వర్యాన బోధిస్తారనీకూడా ముఖ్య మంత్రి మరోప్రశ్నకు జవా

(2-వ పేజీ చూడుడు)

సంస్థాన ఆర్థికవ్యవస్థను విలీనం చేయడానికి నిర్ణయం?

రాజరికంరద్దుకు ప్రత్యేక పతాకానికి ఢిల్లీసుముఖత

న్యూఢిల్లీ, జులై 19: కాశ్మీర్ భారత ప్రభుత్వాల మధ్య సంభాషణలు నిర్ణయాలు జరగడానికి చాలా అనుకూలమైన, ఆశాజనకమైన, విస్పష్టమైన ఘట్టానికి వచ్చినట్లు విశ్వసనీయమైన వర్గాలద్వారా తెలుస్తున్నది. రేపు షేక్ అబ్దుల్లా కాశ్మీర్ తిరిగి వెళ్లవలసి వున్నది. ఆయన ఈ ప్రయాణాన్ని రద్దుచేసుకోలేదు. ఇందువల్ల స్థూలంగా పప్పందం కుదిరిందనే అభిప్రాయం ఏర్పడుతున్నది.

నేడు ఉభయదేశాల ప్రతినిధుల మధ్య చర్చలు జరక్కపోయినప్పటికీ షేక్ అబ్దుల్లా పండితసెహ్రూ గోపాలస్వామి అయ్యంగారతో దీర్ఘసంభాషణలు జరిపారు. కాశ్మీరు ఆర్థిక వ్యవస్థను భారత ఆర్థిక వ్యవస్థలో కలిపివేసే నిర్ణయం జరిగిందని ఈ వర్గాలవారు అంటున్నారు. రాజరికాన్ని రద్దుచేయడానికి, కాశ్మీరుకు ప్రత్యేక పతాక వుండడానికి భారతప్రభుత్వం అభ్యంతరం చెప్పలేదని తెలుస్తున్నది.

దేవర్స్‌పథకంపై కరాచీ ప్రభుత్వ చర్చ

కరాచీ, జులై 19: కాశ్మీర్‌లో సైనికోద్వాసన వ్యవహారాన్ని గూర్చి డా॥ గ్రాహం మిలిటరీ సలహాదారుడు దేవర్స్ తయారు చేసిన నివేదిక పాకిస్తాన్ ప్రభుత్వానికి అందింది.

ఇక ఈసాయంత్రం పాక్ మంత్రిమండలి, ఈరిపోర్టును గూర్చి చర్చిస్తుందని భావించబడుతున్నది.

న్యూయార్క్‌లో జనరల్ డీలేర్స్ భారత ప్రతినిధులతోను, పాక్ ప్రతినిధులతోను జరిపిన సమాలోచనల ఫలితమే ఈరిపోర్టు అని తెలుస్తున్నది.

'ధాన్యం విక్రయలైసెన్సుపద్ధతిని ఇచట అమలుపర్చాలనే నిర్బంధంలేదు'

తపాలా పనివారికి సమ్మెకాలపు జీతం

ఒప్పందం కుదిరినట్లు భారత ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, జులై 19: 1946 సం॥ పు పోస్టులు సమ్మెలో పాల్గొన్నవారికి, వారు హాజరుకాని కాలానికి యివ్వాల్సిన జీతంవిషయమై భారత ప్రభుత్వానికీ, తపాలా పనివారి రాయబార సంఘానికీ మధ్య పప్పందం కుదిరినట్లు నేడు భారత ప్రభుత్వం వారు ప్రకటించారు.

పత్రికాప్రతినిధులగోష్ఠిలో రఫీ కిద్వాయ్ వివరణ

మదరాసు, జులై 20: చెన్నరాష్ట్రంలో చౌకధరదుకాణాలు అవసరమైనంత కాలం ఉండగలవని భారత ప్రభుత్వ ఆహారమంత్రి రఫీ అహ్మద్ కిద్వాయిగారు నిన్న సాయంత్రం గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లో హైదరాబాదునుండి రాగానే తెలియజేశారు.

ఈరాష్ట్రంలో ఆరువారాల క్రితం అమలులోకివచ్చి కంట్రోలు తొలగింపుపద్ధతివల్ల పరిస్థితి ఎల్లా ఉందేది స్వయంగా తెలుసుకోటానికి వచ్చిన కేంద్ర ఆహారమంత్రి పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ ముఖ్యంగా అధికాహారోత్పత్తి నిమిత్తంగా తాము ఇక్కడ వచ్చినట్లు తెలిపారు.

రాష్ట్రంలో వరిధాన్యం ఉత్పత్తి అయ్యే కేంద్రాలలో ధరలు పెరిగిన విషయమై వేయబడ్డ పలుప్రశ్నలకు జవాబుగా కిద్వాయిగారు ఇలా అన్నారు:

"మదరాసు ప్రభుత్వం కంట్రోలు తొలగింపును కడుజాగ్రత్తగాను, కట్టుబాటుతోను జరుపుతున్న పద్ధతిబట్టి చూస్తే ధరలు తిప్పక తప్పదేమని భావిస్తున్నాను. కోయంబటూరులో రెండో వంట, డిశంబరు జనవరిలో ప్రధాన వంటను చేరికిరాగానే ధరలు తిగ్గితీరు తవి."

పత్రికలు ధాన్యం నిల్వలను దాచివేస్తే, ఏమిచేస్తారని అడిగ్గా, "ప్రభుత్వము తిమ అధికారాన్ని వినియోగించి పత్రికలబద్దవుంటే నిల్వలను కంట్రోలుధరకు స్వాధీనపరచుకోటానికి వీలౌతుందని ఆహార మంత్రి శ్రీ కిద్వాయిగారు చెప్పారు. అట్లైనెన్నింగు ఉత్తర్వును మదరాసు ప్రభుత్వం అమలుపరిస్తే శుభప్రదమ్ము కేదా మా పక్షమున్నవని కూడా వారు అన్నారు. పత్రికలు లైసెన్సు పొందినంతమాత్రాన వారు ఒక నిర్ణీతధరకే అమ్మవలసిన నిర్బంధమేమీ లేదు. అయితే యీపద్ధతివల్ల పత్రికలవద్ద ఎంతవరకు నిల్వలో ఉన్నదనే సంగతి ప్రభుత్వానికి తెలుస్తూ ఉండగలదని అందుచేత పత్రికలు పరుకు చాదడం జరుగదని అభిప్రాయం సూచించారు.

మదరాసు ప్రభుత్వం పై ఉత్తర్వును అమలు పరుచకపోతే ఏమౌతుందని అని ఒక విలేఖరి ప్రశ్నించగా వారికి దీనికంటే మంచి స్కీము ఉన్నదేమో వని కిద్వాయిగారు అన్నారు.

జూను 7వ తేదీనుండి అమలులో వచ్చిన కంట్రోలు తొలగింపు విధానం ఫలితాలను తెలుసుకోటానికి యీ రాష్ట్రానికి వచ్చారాయని ఒకరు ప్రశ్నించగా ఆహారధాన్యాలు యేతిని ఎక్కువగా ఉత్పత్తి చేయు పిలుపనే విషయము పరిశీలించి ఆహారం లేదనే పిర్యాదులు లేకుండా చేయాలనే ఉద్దేశ్యంతో తాను వచ్చినట్లు వారు అన్నారు.

మదరాసు ప్రభుత్వం అనుసరించిన విధానమునకు ప్రభుత్వమును అభినందిస్తూ ఆహారధాన్యాల కంట్రోలులో జాగరూకతతో ప్రవర్తిస్తే యెంత మేలు కలుగుతుందో మదరాసుప్రభుత్వ నిదర్శనగా చాటియున్నదని ఆయన అన్నారు.

అంతర్జాతీయ వియ్యం వెల పంగతి యేమని ఒక విలేఖరి ప్రశ్నించగా కంట్రోలు ఎత్తివేసినందువల్ల ఆధర యేమీ తిగ్గలేదని మంత్రిగారు చలోక్తిగా బదులు చెప్పారు. అట్టి సందర్భాలలోధరలు హెచ్చగలవు. ఎట్టకేలకు ధరలు తగ్గుముఖం పట్టువనే నమ్మకం ఉన్నదాయని అడగ్గా "మన అవసరాలకు మనమే పండించుకో గలమనే విశ్వాసం వాకు

(2-వ పేజీ చూడుడు)

'పౌరహక్కులసమస్యపై వ్యాయం సమకూర్చండి'

సింహళ ప్రధానికి భారతీయుల రెండవ విజ్ఞప్తి

కొలంబో, జులై 19: "పౌరస్వత్వ హక్కులు యిచ్చే విషయంలో మాకు సంపూర్ణంగా న్యాయం చేయండి; మన దేశభవిష్యత్తు ఉజ్వలంగా వుండేటట్లు చేయడంలో మేము గూడా ద్వీపమునందలి యితర వర్గాలతో సమంగా కృషి చేసే అవకాశం యివ్వండి" అని సింహళ భారతి కాంగ్రెస్ వారు ద్వీపమునందలి భారతీయుల పక్షమున ప్రధాని డి. ఎస్. సేనానాయకకు నేడు సమర్పించిన రెండవ విజ్ఞప్తిలో కోరుతున్నారు.

గత జూన్ 9వ తేదీన సింహళ భారత కాంగ్రెస్ వారు, ప్రధానికి ఒక విజ్ఞప్తి సమర్పించారు. పౌరస్వత్వ హక్కు పొందడంలో భారతీయులకు కలుగుతున్న యిబ్బందులను గూర్చి సింహళ భారతి కాంగ్రెస్ వారు తమ విజ్ఞప్తిలో ఇలా చెప్పుతున్నారు: "పౌరస్వత్వహక్కు పొందాలంటే నిర్ణీతమైన శాంతికాలం ద్వీపంలో నిరంతరంగా నివసిస్తున్నట్లు ఋజువు చేసి కమిషనరుకు సంతృప్తి కలిగించాలి. కాని ఈ విషయాన్ని మేము ఋజువుచేసి కమిషనరుకు సంతృప్తి కలిగించజాలకుండా వున్నాము. మాకు గల యిబ్బందులలో యిదే ముఖ్యమైనది. అనేక ఎస్టేట్లలో రికార్డులు లేకుండా వున్నవి. పౌరస్వత్వానికి ముఖ్యమైన అర్హతతమకువున్నట్లు ఎస్టేట్ కూలీలు ఋజువు చేయడం కష్టము, అసాధ్యంగూడాఅవుతున్నది. ఇట్టి ఋజువు చూపాలని కోరేచట్టాన్ని యిట్టి పద్ధతిని సులువైనదిగా చేయాలి. దరఖాస్తు సమయమున మైనర్లుగా వుండి విచారణసమయమున మేజర్లు యిన వారి విషయంలో అవలంబిస్తున్న పద్ధతిని సులువుచేసినందుకును, పౌరస్వత్వానికి దరఖాస్తు పెట్టుకొన్నవారి పూర్వీకులు భారతీయులు లేదా పాకిస్తానీలు అని ఋజువుచేసే పద్ధతిని సులువుచేసినందుకును మేము కృతజ్ఞులము. త్వరత్వరగా రిజిస్టరుచేయడానికి చర్యలు తీసుకొంటున్నందుకు మేముసంతోషిస్తున్నాము. కాని ఇవి సమస్య అంచులను గూడా స్పృశింపవు. పౌరస్వత్వానికి దరఖాస్తు పెట్టిన వారు అనేక యిబ్బందులకు లోనవుతున్నారు. అందులో ఒకటి మాత్రమే ఉదహరణకుగాను తెలిపాము. ఈ కష్టాలన్నిటిని మీకు తెలిపి, వాటిపై ఉత్పన్నమైన విషయాలను చర్చించడానికి మేము సిద్ధంగావున్నాము. మాకు న్యాయంచేసి ద్వీపభవిష్యత్తు ఉజ్వలంగా వుండేటట్లు చేయడంలో మేము యితర వర్గాలతో సమంగాకృషి చేసే అవకాశం యివ్వాలని ప్రార్థిస్తున్నాము."

భారతీయులకు కలుగుతున్న ఇబ్బందుల జాబితాను విజ్ఞప్తిలో చేర్చారు.

కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులు

మద్రాసు ఆంధ్రజిల్లా కాంగ్రెస్, తమిళ కాంగ్రెస్ పరస్పర సంప్రదింపుల పద్ధతి పునరుద్ధరణ?

మదరాసు, జులై 20: "రానున్న మదరాసు కార్పొరేషన్ ఎన్నికలకు కాంగ్రెసు తరపున అభ్యర్థులను నిలపెట్టాలని" ఇవ్వాళ ఉదయం జరిగిన మదరాసు ఆంధ్రజిల్లా కాంగ్రెసు తీర్మానించింది.

శ్రీ నీలం సంజీవరెడ్డిగారి బసలో డా॥ కె. వి. స్వామిగారి అధ్యక్షతన జరిగిన మదరాసు ఆంధ్రజిల్లా కాంగ్రెసు ప్రత్యేక సర్వసభ్య సమావేశమునకు నగరంలోని ఆంధ్ర ప్రముఖులు పలువురు వచ్చారు. హాజరైనవారిలో శ్రీ పి. వి. రామారావు గుప్త, ప్రదేశ్ కాంగ్రెసు ఉపాధ్యక్షురాలు శ్రీమతి బి. కామేశ్వరమ్మ, డాక్టర్ ఎ. వి. అవధాని, జలగం సుబ్రహ్మణ్యం నాయుడు పట్టమన్నాటి దామోదరరావు ప్రభృతులు వున్నారు.

ప్రత్యేకాహ్వానంపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డిగారు సమావేశంలో పాల్గొన్నారు.

శ్రీ సంజీవరెడ్డిగారు ఎన్నికల్లో ఆంధ్రులు అనుసరించవలసిన పద్ధతి గురించి, తమిళ కాంగ్రెసుతో వ్యవహరించవలసిన విధానంగూర్చి తెలిపినట్లు తెలుస్తున్నది. తమిళ కాంగ్రెసు ఆంధ్రులతో సంప్రదించి పూర్వపు సాంప్రదాయం ప్రకారం చేయుటకు సుముఖత వెల్లడించినట్లు కూడ తెలుస్తున్నది.

రెండుగంటల చర్చ అనంతరం సర్వసభ్య సమావేశం ఈ క్రింది తీర్మానములను చేసింది.

(1) "కాంగ్రెసు తరపున జరుగనున్న కార్పొరేషన్ ఎన్నికలకు అభ్యర్థులను నిలబెట్టాలని ఈ సభవారు తీర్మానిస్తున్నారు."

(2) "తమిళ, ఆంధ్రజిల్లా కాంగ్రెసు సంఘములు సంయుక్త సమావేశంలో ప్రదేశ్ కాంగ్రెసు సంఘములకు తమ సలహాలను నివేదించవలెనని తీర్మానించడ మైంది.

నూతన కార్యవర్గం

సర్వసభ్య సమావేశం వారిచ్చిన అధికారం పురస్కరించుకొని జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు డా॥ కె. వి. స్వామిగారు ఈ క్రిందివారిని కార్యకర్త సభ్యులుగ నియమించారు.

ఉపాధ్యక్షులు: శ్రీయుతులు ఆర్. సూర్యనారాయణ; కృష్ణబ్ దాస్ జైన్.

జనరల్ కార్యదర్శి: శ్రీ ఎస్. సుబ్బయ్య చౌదరి.

జాయింటు కార్యదర్శులు: శ్రీ పి. బి. సుబ్బారావు, శ్రీ శ్రీ బి. ఎల్. శాస్త్రి.

ట్రజరరు: డా॥ పి. వి. అవధాని.

కార్యవర్గ సభ్యులు: శ్రీయుతులు ఇప్పా వెంకట్రామయ్య, పట్టమన్నాటి సామోదరావు. రామనుజదాస్; పండితారాధ్యుల పి. నాగేశ్వరరావు జె. ఎస్. పటేలు; పందిరి మల్లికార్జునరావు; యం. ధనపాల్; బి. వెంకయ్య పి. మాల్కొండయ్య; జి. భావనారాయణ, మోటూరి సత్యనారాయణ; ధరీవాల్; శ్రీమతి సత్యరాజు; బి. సి. నాగయ్య.

కార్పొరేషన్ ఎన్నికలలో 14 వ డివిజన్‌కు అధ్యర్థిగ నిలబడమని ఆ డివిజన్‌లోని ప్రముఖులు పలువురు శ్రీ పి. వి. రామారావు గుప్తగారిని ప్రోత్సహిస్తున్నారు.

కృష్ణాజిల్లా రైతులకు ఎరువుల అప్పులు

విజయవాడ, జులై 19: కృష్ణాజిల్లాలో దూ. 1,70,000 లను రైతులకు రసాయనిక ఎరువుల రూపములో అప్పు యిచ్చుటకు యిప్పటికి మంజూరు చేయబడినట్లు 'అడిషనల్ డిస్ట్రిక్టు అగ్రికల్చరల్ ఆఫీసరు (కృష్ణ) శ్రీ పి. సి. థామస్ గారు ఆంధ్రపత్రిక విలేఖరితో అన్నారు.

పర్షియా రాజధానిలో బాహాటసంఘర్షణలు

కర్ఫ్యూ అమలుకు కొత్తప్రధాని ఉత్తర్వు

టెహరాన్, జులై 20: పర్షియా మాజీ ప్రధాని మొసాదిక్ సానుభూతిపరులు నేడు రాజధాని టెహరాన్‌లోని బజార్ ప్రాంతంలో ప్రదర్శనలు సాగిస్తూ అధికారులతో బహిరంగంగా సంఘర్షణకు తలపడ్డారు. ఆరుగురు గాయపడ్డట్లు తెలుస్తున్నది. ఇద్దరు మరణించడం కూడా జరిగినట్లు నేషనల్ ఫ్రంట్ వర్గాలవారంటున్నారు. 20వ తేది నుంచి పర్షియా రాజధాని టెహరాన్‌లో కర్ఫ్యూ అమలుజరుపబడ గలదని ప్రధాని ఘవామ్ సుల్తానే నేడు ప్రకటించారు.

ప్రస్తుతం నగరంలో మార్షల్ లా అమలు జరుగుతూనేవుంది. రంజాన్‌కు కొంచెం ముందుగా, డా॥ మొసాదిక్ ప్రధానిగా ఈ కర్ఫ్యూ ఎత్తివేసారు. ఆ తర్వాత తిరిగి మళ్ళీ దాన్ని అమలు జరపలేదు. ఇప్పుడు కొత్త ప్రధాని ఘవామ్ సుల్తానే నగరంలో జరిగిన ప్రదర్శనలు, అల్లర్లు చూచి, రేపటినుంచి ఈ కర్ఫ్యూను అమలు జరపడానికి నిశ్చయించారు.

ఇవ్వాళ్ల నగరంలో పాయుధ రక్షకులు గస్తీలు తిరుగుతూనే వున్నారు. మజ్లిస్‌కువోయే రోడ్లమీద రవాణా అంతా ఆపివేసారు. నగరంలో బజార్లన్నీ మూసివేసారు. రేపు మధ్యాహ్నంలోగా దుకాణాల తాలుపులు తెరవకపోతే, అధికారులు దుకాణాలను వశం చేసుకొని వేరసారాలు సాగించగలరని ప్రభుత్వం బెదిరిస్తున్నది.

ఇవ్వాళ్ల సాయంత్రం కొత్త ప్రధాని సుల్తానే మంత్రివర్గాన్నిచేశారు. మొసాదిక్‌కు అనుకూలంగా ప్రచారం చేసే నేషనల్ ఫ్రంటు క్లబ్బులను, పార్టీ కార్యాలయాలను సుల్తానే ప్రభుత్వం ఆక్రమించుకోవాలనుకుంటున్నది. ప్రస్తుతం ఈ అన్నిచోట్ల పోలీసు కాపలా ఎక్కువైంది. నేషనల్ ఫ్రంటు డిప్యూటీలు అని తమ స్వంత ఇళ్ళని, వాటిని పోలీసులు ఆక్రమించుకునేందుకు వీలులేదని స్పష్టం చేస్తున్నాయి. అట్టి ఇండ్లను పట్టుకోరాదన్న రక్షణ ఒకటి పార్లమెంటు సభ్యులపట్ల అనుభవిస్తుంది.

దక్షిణ పర్షియా గవర్నర్‌ను పిలిపించి, అబదాన్‌లో నూనెన్యాపారాన్ని ఆపివేకారణం వివరించవలసిందిగా ప్రభుత్వం ఆయన్ను కోరదలచుకొన్నట్లు గూడా తెలుస్తున్నది.

ఇవ్వాళ్ల ప్రార్థన్న పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ, ప్రధాని సుల్తానే, ఇరాన్ నూనెపరిశ్రమ పని చేయకుండా సోమరిగా వుండేందుకు వీలులేదని, త్వరలో ఈనూనెనూలలో పనిప్రారంభించడానికి తాను ప్రయత్నం చేస్తానని వ్యక్తం చేశారు. అయితే బ్రిటన్‌తో మీరు కూటిగా సమాలోచనలు ప్రారంభిస్తారా? లేక అంతర్జాతీయ న్యాయస్థానం ద్వారా వ్యవహరిస్తారా? అని అడిగ్గా, ఆ వ్యవహారం అంతా ఆలోచిస్తున్నాను. కాని అని ఆయన సమాధానం యిచ్చారు. బ్రిటిష్ సాంకేతికులను రానీయడం విషయమై గూడా తన అభిప్రాయాలను అనంతరం ఎప్పుడో ప్రకటించగలనని ఆయన విలేఖరులకు చెప్పారు.

ఉదయంమంత్రి ప్రధాని కార్యాలయం వచ్చేపోయేవారితో క్రిక్కిరిసి వుంది. మాజీ మంత్రులు, రాయబారులు, పార్లమెంటుసభ్యులు, మిలటరీ ఉద్యోగులు, పోలీసు ఉద్యోగి అంతా కన్పిస్తున్నారు. పోతున్నారు.

నియోజక వర్గాల్లో పార్లమెంటు కాంగ్రెస్‌సభ్యుల విస్తృత పర్యటన

మెహతాబ్ ప్రతిపాదనకు నెహ్రూ ఆమోదం

న్యూఢిల్లీ, జులై 19: కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ తాలూకు సభ్యులు ఒక అరవైమందిదాకా ఈ పార్లమెంటు సమావేశం ముగిసిన అనంతరం ఆయా నియోజకవర్గాలలో విస్తృతమైన పర్యటనలు ప్రారంభింపగలరని తెలుస్తున్నది.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి జనరల్ హరికృష్ణమెహతాబ్ చేసిన ఈ ప్రతిపాదనను పార్టీనాయకుడు నెహ్రూ ఆమోదించారు.

కాంగ్రెస్ కార్యకర్తలలో ఉత్సాహం కల్గించడానికి, వివిధ నియోజక వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలను సర్వంగా పరిష్కరించడానికి, కాంగ్రెస్ గట్టిగా ప్రయత్నం చేస్తున్నట్లు, జనానికి అర్థమై తగిన ఉత్సాహం వారిలోగూడ కల్గడానికి ఇట్టి పర్యటనలు అవసరమని శ్రీ మెహతాబ్ భావిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఈ పర్యటనలు ఇంకా పదిహేను రోజులకు ప్రారంభం అవుతాయనగా, వీటికి సంబంధించిన కార్యక్రమం అంతా తయారు చేయబడుతుంది. ఈ పర్యటించే సభ్యులు ఏయే విషయాలను గూర్చి, ఎట్లా మాట్లాడాలో నోట్సుగూడా తయారవుతాయి. భూమి విధానం, కమ్యూనిటీ ప్రాజెక్టులు, కాశ్మీర్, ఆహార విధానం, నదిలోయ స్కీములు, విదేశీస్థావరాలు, భాషాధారక రాష్ట్రాలు, ప్రజాసహకారం, ఉత్పత్తి అభివృద్ధి, అధికోత్పత్తి, ఇట్టి సహాయాలన్నీ ఈ ఉపన్యాసాలలో అంశాలు కావలసని తెలుస్తున్నది.

ఈ నోట్సు దాదాపు 10 పేజీలు దాకా వుంటుంది. ఈ నోట్సును మాపార్టీ కార్యదర్శులు, అనంతరం పార్టీ నాయకుడు సరిచూచి, అందులో ప్రభుత్వ విధానాలు, కాంగ్రెస్ ఆశయాలు ప్రతిఫలించేటట్లు చూస్తారు.

ఈ సభ్యులు పర్యటించవలసిన నియోజక వర్గాలు వారి వారి రాష్ట్రాల దరిదాపుల్లోనివే అయి వుంటాయి అయితే అని ఆ సభ్యుడు ఏ రాష్ట్రీయుడో, ఆ రాష్ట్రంలోనివిన్నీ, తనకు సంబంధించినవిన్నీ అయియే వుండనక్కరలేదు. ఒకవేళ, ఒకసభ్యుడు, తన రాష్ట్రం తాలూకుగాక, ఇతర రాష్ట్రాలలోని నియోజక వర్గాలలో తిరగవలసివుంటే, అందుకు ఆ తిరగవలసివున్న నియోజక వర్గాలలోని సభ్యులచేత ఆహ్వానింప బడటం, వారి ఆమోదాన్ని పొందడం జరగవలసి వుంటుంది.

కాంగ్రెస్ చరిత్రలో ఇట్టిపర్యటన కార్యక్రమాలను చేయడం, వాటిని ఆచరణలో పెట్ట ప్రయత్నించడం ఇదే మొదటిసారి.

ప్రపంచ న్యాయస్థానం తీర్పు

హేగ్, జులై 20: ఇంగ్లండు-పర్షియా మూడో సమస్యను విచారించే అధికారంవున్న దీలేనీ ప్రపంచన్యాయ స్థానంజులై22వతీర్పు వెలువుతుంది.

క్షుభ్రమ పంజాబులోని ముల్తాన్ పోలీసు స్టేషన్ పై ప్రజలముట్టడి

తుపాకి కాల్పుల్లో ఆర్గురిమరణం

లాహోర్, జులై 19: ముల్తాన్‌లో ఈ ఉదయం 5 వేల మంది జనసమూహం పోలీసు స్టేషన్‌ను ముట్టడించగా పోలీసులు వారిపై తుపాకులు కాల్చవలసి వచ్చింది. ఈ తుపాకి కాల్పులలో 6 గురు జనం నిహతులైనట్లూ, మరి 10 మంది గాయపడ్డట్లూ పంజాబు ప్రభుత్వం ప్రకటించింది.

నగరంలో శాంతిభద్రతలను కాపాడడానికి 300 సైన్యం నియమించబడింది. ప్రభుత్వ ప్రకటనమేరకు పరిస్థితులు ప్రస్తుతం అదుపులోకి వచ్చినట్లే అర్థం అవుతున్నది. నిషేధాజ్ఞలు విరుద్ధంగా క్రిందటి రాత్రి బహిరంగ సమావేశం జరిపిన ఒక జన సమాహంమీద స్థానిక పోలీసు ఆఫీసరు లాఠీఛార్జీ జరిపించాడని విని ప్రజలు ఆగ్రహావిష్టులై ఉదయం పోలీసు స్టేషన్‌ను చుట్టుముట్టారు. జనం ఆ పోలీసు ఆఫీసర్ను తక్షణమే ఇంకోచోటికి బదిలీచేయాలనీ, అతనిని శిక్షించాలనీ నినాదాలు చేశారు. డిప్యూటీ కమిషనర్ జనాన్ని శాంతపరచడానికి ప్రయత్నిస్తూ, పోలీసు ఆఫీసరు ఏమైనా తప్పు చేశాడని ఋజువైనట్లయితే, అతనిని తగిన విధంగా శిక్షించగలమని హామీ ఇచ్చాడు. కాని జనం ఆయన మాటలను పెడచెవినిబెట్టి పోలీసులపై రాళ్లు రువ్వటం ప్రారంభించారు; దానిమీద పోలీసులు తుపాకులు కాల్చారు. రాళ్లు తగిలి 6 గురు పోలీసులు ఒక పోలీసు ఇన్‌స్పెక్టరు గాయపడ్డారు.

పంజాబు ముఖ్యమంత్రి ముంతాజ్ దౌలతానా ఈ సంఘటనను గురించి దర్యాప్తు జరిపించగలనని నేడొక ప్రకటన చేశారు.

★ సిటీ టెక్నికల్ కాలేజి ★

28/127 ఏలూరు రోడ్డు, విజయవాడ-2.
ప్రతిదినము ఉ 10-30 నుండి 1 వరకు, పా. 2.30 నుండి 5 వరకు ప్రాక్టికల్‌తో పని చేయుచున్నది.
(1) A·M·I·E· కోర్సు. ఇంటర్ పస్టుగ్రూపు (M·P·C·) స్థాయివరకికి 3 సం॥లు.
S·S·L·C· గాని, మెట్రిక్కు గాని స్థాయివరికి 4 సం॥లు. స్థాయివరకు B·E·-B Sc· (Eng) వారితో ఉద్యోగమునకు సమానార్హతలు. యీ నెల 25 నుండి అడ్మిషన్లు ప్రారంభం.
(2) ఓవర్సీర్సు-డ్రాఫ్సుమన్ కోర్సు 10 సం॥లు. S·S·L·C· గాని, మెట్రిక్ గాని చదివి (తప్పనిసరి) చదువవచ్చును. గవర్నమెంటు పరీక్షలందు స్థాయివరకు. గవర్నమెంటులో, నెల 1 కి రు 100 ల నుండి రు 230 ల వరకు సంపాదించగలరు.
(3) డ్రాయింగు కోర్సు లోయరు 4 సం॥లు. హయ్యరు 1 సం॥ స్థాయివరకు
హైస్కూల్సులో డ్రాయింగు ఉపాధ్యాయులుగా పని చేయగలరు. ప్రస్తుతము హైస్కూల్సులో డ్రాయింగు టీచర్సు కొరత ఎక్కువగా వున్నది. లోయరు, 3.వ పారమగాని, 8.వ తరగతి గాని స్థాయివరకు; హయ్యరు S.S.L.C. చదివి తప్పనిసరి చదువవచ్చును. యీ నెల 25 నుండి అడ్మిషన్లు ప్రారంభం.
ప్రాస్పెక్టస్. డిప్లమా పోర్సులకు A·M·I·E·కి రు 2 లు. ఓవర్సీయరు డ్రాఫ్సుమన్‌కు రు 1. డ్రాయింగునకు 0.8.0. M.O. ద్వారా పంపుడు.
గమనిక:-S.S.L.C. పరీక్షలకు అలస్యముగ పస్తుచేసే అడ్మిషన్లు జూలైలో కూడ ఉండును.
ప్రిన్సిపాలు.

ప్రజారోగ్యశాఖ

అసెంబ్లీ చర్చ

చెన్నపట్నం, జూలై 19: నేటి సాయంత్రం విద్యాశాఖ డిమాండును అసెంబ్లీ ఆమోదించిన అనంతరం వైద్యశాఖపద్దును ఆరోగ్య శాఖామంత్రి శ్రీ ఎం. వి. పెట్టిగారు ప్రతిపాదించారు. (వీరిప్రసంగం ఆంధ్రపత్రికలో నిన్నటే ప్రకటింపబడింది.) మంత్రిగారు పద్దును ప్రతిపాదించిన తరువాత చర్చజరిగింది.

మొదట వైద్యశాఖ ఖర్చుపై కోతి తీర్మాన మేమీ ప్రతిపాదింపబడలేదు.

శ్రీ ఎం. పళనియాండి [అరియలూరు-స్వతంత్ర] తిరుచిరాపల్లిజిల్లాలో వైద్యసౌకర్యాలు ఎక్కువ చెయ్యాలన్నారు.

శ్రీ రాజా వి. వి. కృష్ణంరాజు [తుని-కాంగ్రెసు] ప్రభుత్వ ప్రతిపాదనను బలపరుస్తున్నాను. ఆయుర్వేదం మన దేశీయ ప్రజాయానికి అనుగుణ్యమై వృద్ధిపొందుతూ ఉన్నది. దీన్ని ప్రభుత్వం ఎంతమేరా పట్నాలలో వైద్యసౌకర్యాలు చెయ్యడమేకాక పల్లెలను చూడటంలేదు. ప్రజాస్వామ్యం తిన్నగా పనిచెయ్యకపోతే ఇది పస్తుతగాదు. తునిలో ఘోషా ఆసుపత్రిని అధిక ఆసుపత్రులు ఏర్పరచాలి. కాంచీపురం, కళ్తిపూడి, మేమరపుకోట గ్రామాల్లో ఆసుపత్రులు తెరవాలి. మా నియోజకవర్గంలో మూడు గ్రామ వైద్యశాలలుకన్న అధికం లేవు. మా ప్రాంతంలో అధిక వైద్యసౌకర్యాలు కలిగించాలి. మా తాలూకు పంరుకుణాలయాలు, ప్రసూతి ఆసుపత్రులు తెరవాలి.

శ్రీ తమ్మన పోతరాజు [విజయకాడ కమ్యూనిస్టు] ప్రజల ఆరోగ్యాభివృద్ధికి ప్రభుత్వం భోర్డు కమిటీ నియమించి, రచనా సంఘ సూచనలను అమలు జరుపకపోతే ప్రభుత్వం, దేశంలో జబ్బులు ఎక్కువైనకొద్దీ మూర్తీభవించి ఖర్చు పెడుతుంది. కనీసం 10 కోట్లు అయినా ఖర్చుపెట్టి ప్రజారోగ్యమును కాపాడాలి. ఆంధ్రదేశంలో కె. జి. ఆస్పత్రిలో గాని, ఆంధ్రదేశంలో మెయరోగ చికిత్సకు ఏర్పాట్లులేవు. ఆంధ్రప్రాంతం ఒక కేంద్రస్థలములో మెయ శానిటోరియం కట్టాలి. అదేగాక పిల్లలు స్త్రీలకు ఒక ఆస్పత్రిని నిర్మించాలి. అల్లాగే పుట్టకురుడు చికిత్సకు చర్యలు తీసుకోవాలి. జిల్లా ఆస్పత్రులలో స్థితి చాలా హీనంగా వుంది. పడకలను ఎక్కువ చేసి మంచులు పరిగా పక్షయి చేసి జిల్లా ఆస్పత్రులస్థాయిని పెంచాలి. ఆస్పత్రులలో లేండగొండి రోగం ఎక్కువగ వుంది. ధనవంతులకి ఆస్పత్రులలో సౌకర్యాలు లభ్యమౌతున్నాయి. కన్వర్టింగ్ ఫీజా తీసుకొనే పద్ధతిని తీసివేయాలి. గ్రామసైద్యశాలల్లో పనిచేసే డాక్టర్లకు జీతమును పెంచాలి. బోర్డు కమిటీ, రరకాసంఘంమాదనలను దృష్టిలో పెట్టుకొని నిరోధ నిర్మూలనలను సమన్వయపరచి ప్రభుత్వం వంటనే చర్యలు తీసుకోవాలి.

శ్రీ వి. కాలకృష్ణన్ (పుదుక్కోట్టయ స్వతంత్ర) డిప్యూటీ స్పీకరు ప్రత్యేకానుమతితో తిన పేరువ వున్న లోక తీర్మానమును ప్రతిపాదించి ఇల్లా అన్నారు: గ్రామాల్లో వైద్యసౌకర్యాలు పరిగా లేవు. ప్రభుత్వం వంటనే మొబైలు డిస్పెంసరీలను ఏర్పాటు చేసి గ్రామాలకు వైద్యసౌకర్యాలను కలుగచేయాలి.

శ్రీ చింతలపాటి వరప్రసాదరావు రాజు (కాంగ్రెసు-తాడేపల్లిగూడెం): తిండి యెక్కువ అయి పని తక్కువ అవటంవల్ల, డాక్టర్లు యెక్కువ అయి సందుతల్ల రోగాలు యెక్కువ అవుతున్నాయి. రక్త గా రోగములు కుదుర్చుట గురించి ఆలోచించాలి. అంధ్ర ప్రకృతి వైద్యవిధానం పరిణమిస్తుంది. ఆంధ్రప్రాంతంలో ఈ విధానం యెక్కువగ అమల్లోవుంది. గాంధీగారు ఉండివుంటే వైద్య విధానం మారేది. అయినా ప్రభుత్వం ప్రకృతి విధానమును రిక్రగ్నైజు చేయలేదు. మందులవల్ల కే రోగాలు కుదురుతాయనేది కేవలం భ్రమ. మందులకన్న తీసులాంటి టానిక్ విలువగల వానిని ఎక్కువగ ప్రచారంలోకి తీసుకొనిరావాలి. మా కాలూకాలో వ్యాసులు చాలవరకు ప్రకృతి వైద్యంవల్ల కుదురుతున్నాయి. టీకాలు వేసుకోవాలనే నిర్బంధం వుండకూడదు. పసుపస్వాదులు రోగం వచ్చినప్పుడు ప్రకృతి విధానముతోనే కుదుర్చుకుంటున్నాయి. అల్లాగే మనిషిమీద చేయకద్దు. కలీరంలో కిత్తపాటుండా వుండాలంటే మందులు మానివేయాలి. ఆంధ్ర దేశంలో అమల్లో వున్న ప్రకృతి చికిత్సకు ప్రభుత్వం ప్రోత్సాహమివ్వాలి.

శ్రీ యం. కాపయ్య చౌదరి (స్వతంత్రి-చెల్లగొండ) హాలీసుస్టేషన మలఎడల వున్నంతి అభిమానం ఆస్పత్రులను ఏర్పరచాలని ప్రభుత్వానికి లేకుండావుంది. డాక్టర్లను తీయారు చేయుటకు కొత్తగ కాలేజీలను స్థాపించకపోతే కనీసంవున్న కళాశాలల్లో ఎక్కువమందిని చేర్చుకోవాలి. కనీసం రెండుమూడు గ్రామాలకు ఒక మంత్రి పానిని నియమించాలి. గుంటూరు కళాశాలలో 8 వ సంవత్సరం కోర్సును ప్రారంభించాలి. గురజాల ఆస్పత్రిలో పడకలను రెంటంవే పెంచాలి.

కె.ఆ. రంగనాథన్ [తంజి-త్రిపాద, ఆర్కాడుజిల్లా వైద్యసౌకర్యాలు పెంచాలన్నారు. ఎన్. వెల్లపాండ్యన్ [కర్మకేరి-కాంగ్రెసు] మంత్రి గారి ప్రతిపాదనను బలపరుస్తూ మగ పశ్చుల అకు వాయిదాపడింది.

మధ్య ప్రాచ్యంనుంచి మడ్డినూనె ఎగుమతి

బ్రిటన్‌కు అమెరికా ద్రవ్య సహాయం నిలుపుదల

వాషింగ్టన్, జూలై 18: బ్రిటనకు, పశ్చిమాదేశాలకు మధ్యప్రాచ్యంనుంచి క్రూడ్ ఆయిల్ ఎగుమతులకుగాను ఇస్తున్న ద్రవ్యసహాయాన్ని అమెరికా పరస్పర రక్షణ వ్యవస్థవారు నేడు ఆపివేశారు. ఆ దేశాలు, ఈ కంపెనీలు తిమవద్ద ఎక్కువ రేట్లు గుంజుతున్నట్లు చెప్పి ఆరోపణలకు ఫలితంగా ఈ పని జరిగింది.

ఈ నూనెకు చెల్పించుకుంటున్న డబ్బులన్నీ కలిసి, అమెరికా వ్యాయ శాఖవారికి ఇట్టి ఫిర్యాదును చేసాయి. 1949-51 లమధ్య ఈ విధంగా ఈ కంపెనీలు తిమ వద్దనుంచి 50 మిలియన్ల డాలర్లు గుంజినట్లు ఈ ఫిర్యాదులో పేర్కొనబడింది. ఇక తిరిగి ఈ కంపెనీలకు, ఆ దేశాల మధ్య ఈ రేట్లను గురించి కొత్త ఒప్పందం కుదిరితేగాని ఈ సహాయం చేయడాన్ని తిరిగి ప్రారంభించక పోవచ్చునని, ఈ వ్యవస్థ తాలూకు ఉద్యోగులు అంటున్నారు.

ఈ నూనె అమ్మకంలో పాల్గొంటున్న నూనె కంపెనీలు ఇవి: సోకోనీ వాక్యూమ్ ఆయిల్ కంపెనీ, ది ఎస్సో ఎక్స్‌ప్లోర్ కార్పొరేషన్, కాలిఫోర్నియా-టెక్సాస్ ఎఫిలియేట్స్, కార్పొరేషన్.

ఒక ఏడు నూనె కంపెనీలు కలిసి అంతర్జాతీయంగా సాగిస్తున్న గూడుపుఠాణీ వ్యవహారాన్ని గూర్చి అమెరికా ప్రభుత్వం ఫెడరల్ గ్రాండ్ జూరీని విచారించవలసిందిగా అటర్నీ జనరల్ జేమ్సు మెక్‌గ్రాత్ నేడు పల్లడించేశారు. ఈ గూడుపుఠానీలోవున్న కంపెనీలు ఇవి: న్యూజెర్సీ స్టాండర్డ్ ఆయిల్ కంపెనీ, కాలిఫోర్నియా స్టాండర్డు ఆయిల్ కంపెనీ, సాకోనీ వాక్యూమ్ ఆయిల్ కంపెనీ, గల్ ఆయిల్ కంపెనీ, ఇవి అమెరికా కంపెనీలు: ఈ పరిశీలనకు గురిఅయ్యే రెండు బిదేశీ కంపెనీలు గూడా వున్నాయి. అవి 1. రాయల్ డచ్చి షెల్ ఆయిల్ కంపెనీ; 2. ఆంగ్లో-ఇరానియన్ ఆయిల్ కంపెనీ. తమ్మ్యా తంకంపెనీల వ్యవహారాలను పరిశీలించి, ఫెడరల్ ట్రేడ్ కమిషన్ వారు ఒక రిపోర్టును తయారుచేశారు. తురిపాన్లను బయటపెట్టక పోయినా, ఇందులో ఈకంపెనీలు అన్నీ కలిసి కృత్రిమంగా నూనెధరను హెచ్చు స్థాయిలోవుంచి అధికంగా లాభాలను చేస్తున్నట్లు ఆరోపింపబడినట్లు తెలిసినవారు చెబుతున్నారు.

అమెరికా విదేశాంగనీతికి దెబ్బ

ఈకంపెనీల ఈ గూడుపుఠాణీ మూలంగా మధ్యప్రాచ్యంలో అమెరికా విదేశాంగనీతి దెబ్బతినిపోయిందని సెనెటర్ హెన్నిన్ నేడు మరో ఆరోపణను చేశారు. ఒక్క మధ్యప్రాచ్యదేశాల్లోనేగాకుండా ఇండోనీషియా, వెనిజులా మొదలైన దేశాల్లో గూడా ఇందుకల్లనే అమెరికాప్రతిష్ఠ అడుగంటుతున్నదని ఈయన అన్నారు. ఒక్క అమెరికాను మినహాయిస్తే, తక్కిన ప్రపంచంలో నూనె అంతా తూనీదు కంపెనీల సుత్రధారుల వున్నారు.

లను తీసివెయ్యాలన్నారు.

శ్రీ పీసపాటి పుండరీకాక్షరావు [కుంజరం-కృషికోలాల్] గ్రామాల్లో ఎక్కువ ఆసుపత్రులు ప్రారంభించాలి. కొన్ని వైద్యశాలల్లో మందు లేకుండవు. పుక్కుంటిగా మందులు ఉంచాలి. తిన్న గావడపని ఆసుపత్రులను తాలూకా హెడ్ క్వార్టర్సు ఆసుపత్రులను ప్రభుత్వం తీసుకొని నడిపించాలి. శ్రీకాకుళంలోని ఆసుపత్రిని పక్కా ఆసుపత్రిగా మార్చాలి. ఎస్. టి. ఎ. లకు స్థానిక సంస్థలకు ఉచితంగా వైద్య సౌకర్యాలు కలిగించి దేశసంరక్షణ ప్రభుత్వాన్ని అభినందిస్తూ గ్రామోద్యోగులకు గూడా వర్తింపజెయ్యాలి. గౌరవ వైద్యులను పేదను ప్రభుత్వం తీసుకోవాలి."

శ్రీ కున్నిరామ కురుప్ [క్విలాండి- [పజాసార్టీ] మలబారులో అధికవైద్య సౌకర్యాలు కల్పించాలన్నారు.

శ్రీ వైకుంఠ బాలిగ [పాలెమెంగుడూరు- కాంగ్రెసు] మంత్రిగారి ప్రతిపాదనను బలపరచారు.

శ్రీ జొజ్జ అప్పలస్వామి [అమలాపురం- షెడ్యూల్ కాస్టు ఫెడరేషను] ప్రభుత్వం ప్రజలకు చేసే కృషికి అభినందిస్తూ ప్రభుత్వవిధానం మారాలని కోరుకున్నాను. వైద్యసౌకర్యం మారిజనులకు అందుబాటులో ఉండేటట్లు చెయ్యాలి. దెల్లా ప్రాంతాల్లో పెద్ది ఆసుపత్రులు లేక బాధ పడుతున్నారు. గనుక ఒక పెద్ద వైద్యశాలను నాన్ ఏర్పరచాలి."

శ్రీ కడప కోటిరెడ్డి [కడప - కాంగ్రెసు] గ్రామాల్లో తక్కువ వైద్యశాలలున్నా వైద్యులు లేరు. మందులు లేవు. గ్రామ వైద్యశాలలకు ప్రభుత్వం ధనసహాయం ఎక్కువ చేయాలి. మెడికల్ కాలేజీల సంఖ్యను పెంచాలి. జిల్లాలలో పనిచేసే డాక్టర్లందరికీ మధ్యమధ్య అయిదారు సంవత్సరాలకు మదరాసు జనరలు ఆసుపత్రిలో తర్ఫీదుపొందే ఏర్పాటుండాలి. కాయలనీడులో ఒక మెడికలు కాలేజి స్థాపించడం అవసరం.

శ్రీ కే. మాధవన్ నంబియార్ శ్రీ కే. పి. గోపాలకృష్ణన్లు మాట్లాడిన మీదట సభ సోమవారం 10-30 గంటలకు వాయిదాపడింది.

ఢిల్లీలో అగ్రరాజ్యాల సభ

అమెరికా వైఖరి: చెస్టర్ బౌల్స్ వివరణ

బొంబాయి, జూలై 18: నెహ్రూ మాసంలోని అగ్రరాజ్యాల సభను ఢిల్లీలో ఏర్పాటుచేసే పక్షంలో అట్టి సభ జరగడంవల్ల పరిస్థితులు బాగు పడగలవన్న నమ్మకం కుదిరితే, అమెరికా అట్టి ప్రయత్నాన్ని ఆమోదించితీరుతుందని ఇండియాలో అమెరికా రాయబారి చెస్టర్ బౌల్స్ నేడు వ్యక్తం చేశారు.

బొంబాయినుంచి వెలువడే, బ్లిట్జ్ పత్రిక విలేఖరితో మాట్లాడుతూ రాయబారి బౌల్స్, తులిపుయింతో, యింకా అనేక విషయాలలో ఈ విలేఖరికి తోచిన అనుమానాలను పరిహరించి పారవేశారు. ఈ విలేఖరి వేసిన ప్రశ్నలు అడియా, అమెరికా విధానం దగ్గరనుంచి, అమెరికా అధ్యక్షునిఎన్నికలు వరకువున్న అన్ని విషయాలకు సంబంధించినవై ఉన్నాయి.

ఇండియా అంతరిక్షవ్యవహారాలలో అమెరికా జోక్యం పెట్టుకుంటున్నదా? అనితమవిలేఖరి వేసిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ అట్లా ఒక దేశం అంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకోనే విద్యతిని అమెరికా ఎప్పుడూ పెట్టుకోలేదని రాయబారిబౌల్స్ సమాధానంఇచ్చారు.

ఐతే ఇండియాలో ప్రారంభమైన ప్రజాస్వామ్య ధర్మప్రయోగం జయప్రదం కావడానికి ఎన్నివిధాల సహాయం చేయవచ్చో అన్నివిధాల అమెరికా సహాయం చేస్తుంది. ఇండియాలో ప్రజాస్వామ్యధర్మవిజయంమీద ఒక్క ఇండియా భవిష్యత్తేగాక, ఆసియాభవిష్యత్తు, ప్రపంచం అంతటి భవిష్యత్తు గూడా ఆధారపడివున్నాయి అని ఆయన అన్నారు.

కమ్యూనిజము, దాన్ని పరిహరించడం ప్రభృతి విషయాలనుగూర్చి ఈ పత్రికా విలేఖరి వేసిన ప్రశ్నకు సమాధానంఇస్తూ, మరరుపాకులతోను, అటం బాంబులతోను, టాంకులతోను ఈ కమ్యూనిజంను అరికట్టవచ్చునని అమెరికాలో ఎవరూ అనుకోవడంలేదని, అయితే దీన్ని ప్రజాస్వామ్యశక్తుల ప్రచలనం చేసి అరమం సాధ్యమని అనుకుంటున్నారని ఆయన మరో ప్రశ్నకు సమాధానం ఇస్తూ చెప్పారు.

ఇండియా వ్యవహారాలలో జోక్యం చేసుకొని, దేశం కమ్యూనిస్టుల పరం కాకుండా అభివృద్ధినిరోధకులకు అమెరికా సహాయం చేస్తుందా? అని ఈ విలేఖరి ఇంకో ప్రశ్న వేశాడు. ఈ ప్రశ్నకు రాయబారి బౌల్స్ ఈ విధంగా సమాధానం ఇచ్చారు: ఇండియా ప్రజలు కమ్యూనిస్టు మార్గాన్ని అవలంబించడం, అవలంబించకపోవడం అది అమెరికాకు సంబంధించిన విషయం ఏమీకాదు. ఆ విషయాన్ని భారతదేశం ప్రజలే తేల్చుకోవలసి వుంటుంది. ఒక వేళ ఇండియా ప్రజలు కమ్యూనిజాన్ని వరిస్తే అది చరిత్రలో అతి విషాదాంత వృత్తాంతం అయి పూరుకుంటుంది. అది వేరే విషయం. పోతే అమెరికా అభివృద్ధి నిరోధకులకు సహాయం చేస్తుందని, చేస్తున్నదని నేను అనుకోను. అట్లా చేద్దామన్నా దిలాసాలున్నా, 19 శతాబ్దం నాటి ఘనాన్యాయ్య పద్ధతినిరక్షించడం గల్గడం, అసాధ్యమైన విషయం అని అందరికీ తెలిసింది. అయితే ప్రపంచంలో ఇంతవరకు ఏదేశమున్నూ ఒప్పుకొని కమ్యూనిజంను తెగిమీదకు తెచ్చుకున్నట్లు చరిత్రలోపాత్యుంకన్నిం దరు. కమ్యూనిజం ప్రజల ఒప్పుతోరాదు. ఆరాచకంతో ద్వేషంతో, జాత్యవ్యవస్థలతో, తుపాకులతో పీటిలోనే అది నెగ్గుకుంటూ వస్తున్నట్లు కన్పిస్తుంది. అటువంటి స్థితిని భారతదేశపు లు తిల ఒగ్గుకోరని వారు తట్టవేం లేదు.

కొరియా యుద్ధంలో నెహ్రూ మధ్య వర్తిత్వాన్ని అమెరికా అంగీకరిస్తుందా; అని ఈ పత్రిక విలేఖరి ఇంకో ప్రశ్న వేసారు. కొరియాలో నిష్పాక్షికమైన యుద్ధవిరమణను సాధించగల ఎట్టి ప్రయత్నాన్నైనా అమెరికా హర్షిస్తుందని రాయబారి బౌల్స్ సమాధానం చెప్పారు.

కమ్యూనిస్టులుపట్టుకొన్న కైదీలలో సెకింగ్ లో వుండివారెవరు నేవాళ్లు వుంటే, వారిని అట్లావుండనివ్వాలి. అల్లాగే నైనా, ఉత్తరకొరియా యుద్ధ కైదీలు తాము నైనాకుగాని, ఉత్తర కొరియాకుగాని పోమని హృదయపూర్వకంగా అంటేఅందుకువిరుద్ధంగా, వారిని అప్పటికి గెంటడానికి ప్రయత్నం జరగకూడదు. అని ఆయన అన్నారు.

ఇండియాకు అధికంగాసహాయాన్ని సమకూర్చడానికిగాను తాను ఈ మధ్య చేసిన ప్రయత్నం అంత ఫలప్రదం కాలేదని, అందుకు ఇది యెన్నిళ్ల సంవత్సరం అయివుండటమే కారణమని, ప్రతిరాజకీయ పక్షమూడ తిన్న ఎన్నుకుంటే పన్నులు తగ్గించివేస్తానని అంటూవుండటంతో ఈ తిప్పలు అంతాపడుతున్నదని, అదీకాక, కాంగ్రెసుకు ఇతరమైన తొందరపనులువుండి, ఈ విషయాన్ని గూర్చి సమగ్రంగా చర్చించే సావకాశం కల్గలేదని ఆయన వివరించారు.

అయితే ఇంతవరకు అమెరికాఇండియాకు చేసిన సహాయం ఏవిధంగా ఆక్షేపణీయమైన సహాయం కాదని రాయబారి బౌల్స్ స్పష్టం చేసాడు.

ఈ సంవత్సరం జరిగిన సహాయంలో మొదటి ఆరు, ఎనిమిది నెలల్లోను 25 కోట్లరూపాయల సహాయం జరిగిందని, ఈ సహాయం అంతా లక్షటన్నుల ఎరువులు, 200 కొట్టంభాలులు, 40, 50 వేల టన్నుల ఉక్కు, మలేరియా నుంచి నివారించడానికి ఉపయోగపడే డి. డి. టి. మొదలైన వస్తువుల రూపంలో జరిగిందని ఆయన స్పష్టంచేసారు. ఈ వస్తువులన్నీ ఇండియాకు చేరాయి. ఇంకా చేరతాయి. అయితే 1952 ఆర్థికసంవత్సరం ఆదినుంచి ఎంత సహాయం జరిగిందో వాకు బాగా తెలియదు. అదిగూడా ఏమీ అల్పంగా వుండదు అని ఆయన అన్నారు.

ఇండియాకు అమెరికా ఈ సహాయాన్నంతా ఎందుకు చేస్తున్నదీ? ఏ ప్రయోజనాన్ని ఆశించి చేస్తున్నదీ? అని ఈవిలేఖరి ఇంకో ప్రశ్న వేశారు. ఈప్రశ్నకు సమాధానంఇస్తూ, అమెరికాకు కమ్యూనిజంఅంటే గుడ్డి వ్యతిరేకతవున్నదని భావించడమే పొరపాటని రాయబారి బౌల్స్ హెచ్చరించారు. ఈవిధమైన సంవత్సరాల్లో ప్రజాస్వామ్యసర్వాన్ని అనుసరించడంవల్ల ఎట్టి మహావిపత్తులను బాధించబడ్డా ఇండియా రూపించగలట్లు చేయాలనే అమెరికా ఉద్దేశం. ప్రపంచంలో ఎన్నిసైన నిరూపింప బడిన దానికంటే ఘనంగా ధర్మం ఇండియాలో నిరూపింపబడాలనే మేము వాంఛిస్తున్నాం. అంటే అదివరకు అభివృద్ధి అంటే ఎమిటో దొరుగక, మనకు బడివున్న ఒక దేశంలో పార్టీయిలంతో శ్వాలతో సంబంధం లేకుండా, వ్యక్తి స్వాతంత్ర్యాన్ని హరించకుండా, వాక్ స్వాతంత్ర్యాన్ని అణచకుండా, స్వతంత్రంగా పాటు చేసే అధికారాన్ని ప్రజలకు ఇచ్చి, మతస్వాతంత్ర్యాన్ని నిలబెట్టి, ప్రజల జీవితి ప్రమాణాన్ని హెచ్చించ వచ్చునని, వ్యవసాయాన్ని అభివృద్ధిలోకి తెచ్చి ధాన్యోత్పత్తిని ఎక్కువ చేయవచ్చునని, ఉక్కు, ఇనుము, విద్యుత్తు, రసాయనములు మొదలైన కీలక పరిశ్రమల పెంపొందించవచ్చునని, ఇదంతా గూడా ఐదు సంవత్సరాల కాలవ్యవధిలో చెనకబడి వున్న ఒక స్వతంత్ర ప్రజాస్వామ్యంలో జయప్రదంగా సాగివస్తుందని నిరూపింప బడాలనే అమెరికా ఆశిస్తున్నది. అంతేకాన్నా ఈ పథకం చేయడంలో అమెరికా ఆశించే ప్రయోజనం వేరేమీ లేదని అని ఆయన విశదం చేసారు. ఇండియా గనుక ఇట్టి ఘనకార్యాన్ని సాధించినవాడు ఆర్థికంగాను, రాజకీయంగాను గూడా ఉదాత్తమైన చరిత్రను నిర్మించ గల్గిన వాడు, ప్రపంచం అంతటు ప్రజాస్వామ్యం అన్నది పట్టి విశ్వాసం మాత్రమే కాదని, పరివార కార్యకారి అయిన ఒక ప్రబుద్ధ ధర్మం అని ఇంకొకరి ఋజువు అవుతుంది. అదియా గనుక, ఈ ధర్మం ఈ పరీక్షకు అగలేకపోతే, ఇక ఆసియాలోనే, ఆధర్మం అంతరించి పోతుంది. ఇప్పుడు ఇండియా అట్టి పరీక్షకు అనువైన క్షేత్రంగా వుంది. భారత ప్రజలు యిందు నిమిత్తం సాగిస్తున్న మరో కృషికి, ఏ మాత్రం సహాయం చేయకపోవడం అంటూ పాధ్యమైనా, అమెరికా ఎంతోమంతో ఆ సహాయాన్నంతా చేస్తుంది అని రాయబారి బౌల్స్ స్పష్టంచేశారు.

అయితే, అమెరికా ఇండియాకు ట్రాక్టర్లు, బుల్‌డోజర్లు, గొట్టంబావుల సామానులు మొదలైన వ్యాపార సాయక పరికరాలు మాత్రమే యిచ్చి, యంత్రి సామగ్రిని సరఫరాచేయక పోవడానికి కారణం ఏమంటారు? అని 'బ్లిట్జ్' పత్రిక విలేఖరి ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు ఆయన ఇచ్చిన సమాధానం ఇది: ఇండియా ముఖ్యంగా ఆహారవిషయంగా స్వయంపోషకం కావలసి వుంది. అదికాక ఇండియాలో ప్లానులు వేస్తున్నవారుగూడా ముందు స్వీయసాయాభివృద్ధికి పూనుకొనడమే యోగ్యమైన విషయంగా భావిస్తున్నారు. అమెరికా సంగతి చూచినా అంతే. ఇప్పటికి 150 సం॥ క్రిందట అమెరికా తిన లోపం 95% ఆహారాన్ని యిరవ దేశాలకు 5% ఆహారాన్ని ఉత్పత్తి చేసేది. ఇప్పుడుగూడా అమెరికాలో 18% ప్రజానీకం ఆహారోత్పత్తిలో నిమగ్నం అయి వున్నారు. వీరు ఒక్క అమెరికాకు కావలసిన ఆహారాన్నే గాక, ఎగుమతులకు కావలసిన ఆహారాన్ని గూడా ఉత్పత్తి చేస్తున్నారు. అంటే దేశంలో 82% దాకా ప్రజా పారిశ్రామికాభివృద్ధికి దోహదం కల్పించడం కోసం, ఆ అభివృద్ధిలో పాల్గొని స్వాతంత్ర్యంతో, శేలి వచ్చారు.

ఆతర్వాత ఆ విలేఖరి వేసిన ప్రశ్న మీరు ఇండియా సాధించిన విషయాలలో ఘనమైనది ఏమిటని భావిస్తున్నారని; ఈ ప్రశ్నకు సమాధానం ఇస్తూ, ఈరెండు దేశాల ప్రజలు ఒకరిని ఒకరు అర్థంచేసుకోగల సౌకర్యాన్ని కల్పించగల్గామని మాత్రం నేను భావిస్తున్నాను. నేను అర్థం చేసుకోవడం అన్నప్పుడు, ఏకీభావం కుదర్చగల్గామని అర్థంమాత్రం కాదు అని ఆయన అన్నారు.

జపాన్‌లో భూకంపం

టోక్యో, జూలై 18: నేటి ఉదయం పశ్చిమ జపాన్‌లో తీవ్ర భూకంపం వచ్చింది. దీనివల్ల కనీసం 9 మంది చనిపోయి ఉంటారనీ, 184 మంది గాయపడి ఉంటారనీ, తెలుస్తున్నది.

కెండాకానకి ఎగువ ప్రాంతంలో భూకంప కేంద్రం ఉన్నది. అక్కడ విపరీత సుయిన తాకిడి వచ్చింది. ఒసాకా, కకోయామా, అయిలీలలో ఈదా నష్టం జరిగింది.

'లాభాలలో ఎక్కువవాటాకు కార్మికులు ఉత్పత్తి హెచ్చించాలి'

పరిశ్రమల యజమానుల సభలో భారతప్రభుత్వ కార్మికమంత్రి గిరిగారి ఉద్బోధ

న్యూఢిల్లీ, జూలై 19: "దేశీయులందరి సామ్యాయ కూలి ప్రమాణాన్ని అందుకోనంతవరకూయ ప్రమాణాన్ని స్తంభింప చేయడానికి మేము అంగీకరించము" అని భారతప్రభుత్వ కార్మికశాఖ మంత్రి శ్రీ వి. వి. గిరి ప్రకటించారు. పారిశ్రామిక యజమానుల యావద్భారత సంస్థ 19 వ సమావేశంలో ఉపన్యసిస్తూ శ్రీ గిరిగారు యింకా ఇలా అన్నారు: "బంగారు గుడ్లు పెట్టేబాతును చంపుకోడంవల్ల కార్మికులకు ప్రయోజనమేమీ వుండదు. లాభాల్లో క్రమేపి యెక్కువ భాగం పంచుకోవాలంటే ఉత్పత్తి హెచ్చించడంకంటె మరోమార్గం లేదు. ఉత్పత్తికి కార్మికులు, పెట్టుబడిదార్లు రెండుభుజములువంటివారు. ఉత్పత్తి హెచ్చించడంవల్ల కలిగే అదనపు లాభాలను కార్మికులు, యజమానులు న్యాయంగా పంచుకోవాలి.

కార్మికులు యజమానులు సుమార్దాత్మకమైన మెలగి ప్రభుత్వ తోడ్పాటు మైనంతే తక్కువగా వుండేటట్లు చూడాలి. కాసవాలవల్ల కలిగే ప్రయోజనంకంటె పరస్పర మైన ఒప్పందాలు చేసుకోడంవల్ల యెక్కువ ప్రయోజనం వుంటుందని నేను విశ్వసిస్తున్నాను. కూలికిన్నీ, ఉత్పత్తికిన్నీ సంబంధం వుండాలని సభాధ్యక్షులు శ్రీ కాంతి ప్రసాద్ జైయిను అన్నారు. ఒక్క ఉత్పత్తికి, కూలికిమాత్రమే గాక ఉత్పత్తి కూలి, లాభాలు-ఈ మూటికి పరస్పరసంబంధంవుండాలి. పారిశ్రామికమైనంతవరకు కార్మికులతోను, యజమానులతోను సమాలోచనలు జరిపి కొత్తతరహాలు చేస్తాయి. కొత్తపట్టాలలో చేర్చాల్సిన విషయాలపై ఉభయ పక్షాల అంగీకారభావం పొందుతాయి. మొత్తంమీద ఆలోచించిన యెడల కార్మికులకు న్యాయం చేయాలనే అనక్తి యజమానులలో జాగాటికి హెచ్చుతున్నది. ఈ విధంగానే మొత్తంమీద ఆలోచించిన యెడల పారిశ్రామిక కార్మికులు క్రమశిక్షణా విరసితంగా ప్రవర్తిస్తున్నారనిగాని, ఉత్పత్తిని మందంచేసిపడ్డారులు అవలంబిస్తున్నారనిగాని చెప్పలేరు. నిరుద్యోగం తగ్గించడానికి, ఉత్తరోత్తరం నిరుద్యోగమే లేకుండా చేయడానికి తీసుకు సెచర్యలన్నిటికి నేను తోడ్పడతాను. ఇంక ప్రావిడెంటు ఫండు విషయంలో చట్టాన్ని అమలు చేయడానికి విపరీతంగా కేంద్రీకృతమైన సంస్థను యేర్పరిచేఉద్దేశ్యం భారత ప్రభుత్వానికి లేదు. అయినప్పటికీ చట్టాన్ని సరిగా అమలు చేయాలంటే సమర్థులైన తనిఖీదార్ల బృందం వుండడం అత్యావశ్యకము. కార్మికుల క్షేమలాభాల మద్దేశంచే కార్మికుల ప్రభుత్వ భీమాచట్టం చేశాము. ఈ పథకంవల్ల కార్మికులకు పరిపూర్ణమైన లాభాలు కలిగేటట్లు చూడడానికి స్వాస్థ్యమైనదంతా చేస్తాము. దేశంలో గృహ వసతుల పరిస్థితి ఘోరంగా వున్నందుకు ప్రభుత్వంవారు ఆందోళన చెందుతున్నారు. పరిస్థితులను చక్కదీయడానికి ప్రభుత్వంవారు స్వాస్థ్యమైనదంతా చేస్తారు. పారిశ్రామిక కార్మికులకు యిండ్లు కట్టించే సమస్యకు తొలి ప్రాధాన్యం యివ్వాలని నా ఉద్దేశ్యం. ఇందుకు 1946 సం॥ము నుంచి నిర్వచింపబడిన పథకాలు పథకాలుగా మాత్రమే నిలిచిపోయినవంటే అందుకు కొంతవరకు యజమానులే బాధ్యులని నేను నిష్కపటంగా చెప్పదనును."

శ్రీ జైయిన్ అధ్యక్షోపన్యాసము

శ్రీకాంతి ప్రసాద్ జైయిను తన అధ్యక్షోపన్యాసంలో ఇలా అన్నారు: కార్మికులకు యెక్కువ కూలి యివ్వాలనే విషయమును దేశీయులందరి యజమానులు హృదయ పూర్వకంగా అంగీకరిస్తున్నారు. ఐనప్పటికి ఇట్టి కూలికిన్నీ ఉత్పత్తికిన్నీ సంబంధం వుండాలి. ఇట్టి భారాన్ని వహించడానికి పరిశ్రమకుగల శక్తిని గూడా విచారించాలి. దేశమంతటా కూలి ఒక విధంగా వుండాలనే కఠిన నియమం పనికిరాదు. యజమాని కార్మిక సంబంధాల్లో పరిశోధ ప్రభుత్వ జోక్యం లేకుండా వుండడం వాంఛనీయము. కాని ఇది జయప్రదం కావాలంటే కూలీలు కూడా వున్నతస్థితి విషయాన్ని కార్మికులు గ్రహించాలి. దేశంలో పలిసి, మంచి పద్ధతులలో అభివృద్ధి కాదగిన పరిశ్రమలకు రక్షణ అవసరము. యీ విషయమై ప్రభుత్వ విధానాన్ని మార్చవలసివున్నది. దేశీయ పరిశ్రమలకు రక్షణ యిచ్చే విషయంలో 1945 సం॥ము నుంచి ఉదారమైన సూత్రాన్ని వర్తింప జేస్తున్నప్పటికీ, ఈ పరిశ్రమలకు రక్షణ కొద్ది కాలానికి మాత్రమే లభిస్తున్నది. కనీసమైన షరతులపై రక్షణయిస్తున్నారు. ఈ పద్ధతి మారాలి. దేశీయపరిశ్రమలకు రక్షణ యిచ్చే విషయాన్ని ప్లానింగ్ కమిషను అతిశ్రద్ధతో విచారించి నిర్ణయాలు చేస్తారని, ఆ నిర్ణయాలపై ప్రభుత్వంవారు తగిన చర్య తీసుకొంటారని ఆశిస్తున్నాను. ద్రవ్యలోపం వల్లనే కార్మికులకు యింట్లు కట్టించేపని సాగిలవలుకుండా వున్నాము. ఈ విషయంలో ప్రభుత్వంవారు పారిశ్రామికులకు సహకారం చేయాలి. ఇందుకుగాను బడ్జెటులో ప్రత్యేకించిన ద్రవ్యాన్ని పారిశ్రామికులకు అనువుగా యిచ్చే విషయాన్ని ప్రభుత్వం వారు విచారించాలని కోరుకున్నాను.

కార్మిక నాయకుల బాధ్యత

కార్మికులు కాని వారు యిప్పటికు భారత కార్మిక నాయకులుగా వున్నారు. వీరి బాధ్యత చాలాగురుతరమైనది. వీరు కార్మికులను పరిశోధన మార్గంలో నడపాలి. రాజకీయ లాభానికి కార్మికులను వీరు ఉ

ఆంధ్రపత్రిక

సచిత్రవారపత్రిక

23-7-1952 బుధవారం వెల 4 అణాలు.

ఈ వారం ముఖ్య విషయాలు:

వరహీనం—(కథానిక)—శ్రీ భమిడిపాటి జగన్నాథరావు
చదరంగం—(కథానిక)-శ్రీ రుద్రపాటి శ్యామ్యూల్ జాన్
చర్విత చర్వణం—(నాటిక)—శ్రీ విపించి
ప్రశ్నలు—సమాధానాలు
వందతంత్రం బొమ్మల సీరియల్.
ఇవిగాక ఇంకా కథలు, సీరియల్స్, బొమ్మరిల్లు, సినిమా, రాజకీయవ్యాఖ్యలు వగైరా.

పాలు కావలసినపుడు
శ్రేష్టమైనది ఉపయోగించుడు
నెసిల్సు
"గొల్లభామ" పాలు
ఇండియాలో గొప్పది
నిండు మీగడగలది-
తీపుతోటి చిక్కగా
చేయబడినది

నవ వికసిత పుష్పం వలె
తాజాగా, మనోహరంగా
ఉండండి...

హమాం
టాయిలెట్ సబ్బును
వాడుడు

హమాం క్రొత్త సువాసన
కలది...మరియు ఎక్కువ
కాలం మన్నుకూడా!

ది టాటా ఆయిల్ మిల్స్
కంపెనీ లిమిటెడ్ — టాటా తయారు

4 కారణములు—
ఏల నేషనల్—ఎల్లో రేడియోలే
మీరు కొనుటకు అత్యుత్తమమైనవి

● క్రొత్త తక్కువ ధరలు
ఎక్కువ సమర్థతతో అధిక సంఖ్యలలో ఉత్పత్తి యగుటచే విశేష జాగ్రతగల నేషనల్—ఎల్లో రేడియోలను యింతకు పూర్వ మెన్నడూ అమ్మబడని తక్కువ ధరలకు మీరు కొనగలరు.

● ఎక్కువ సమర్థమైనవి
ఇబ్బందులు లేకుండా పని చేయుటకు వీలు నంచే నేషనల్—ఎల్లో కాని కట్టడరమైన పరీక్షలలో నెగ్గిన భాగములు మాత్రమే వీటిలో ఉపయోగించబడినవి ఇతర రేడియోలకు "చాలులే" అనే భాగములు తిరస్కరించబడినవి.

● "మూన్సూన్ సైడ్"
నేషనల్—ఎల్లో రేడియోలు వర్షాకాలంలో సైతము తప్పక పని చేస్తాయి. వీలనంచే అన్ని భాగములు మూసూలుకన్న 16 రెట్లు పొట్టి జాతాకరణ మార్చుట చెందుటయే.

● కొనుటకు తేలిక
మొత్తం ధరలో కొద్ది భాగమును మాత్రము చెల్లించి మీరు యే నేషనల్—ఎల్లో రేడియోనైనా యింటికి తీసుకు పోవచ్చును. మిగతా సొమ్మును తేలికగా చెల్లించు పద్ధతిలో నలుభై నెలల కాలవారీ మొత్తములుగా చెల్లించవచ్చును.

'కుమార్'—తక్కువ వెలగల 3 వాల్వ్ సూపర్ హెట్. 3 బ్యాండ్లు, ఎసి మరియు ఎసి-డిసి

ఎ. ఎల్. రెడ్ యు అప్లయెన్సెస్ లిమిటెడ్.
పాకర్ రిప్రజెంటేటివ్లు:
1/18, పాండ్ రోడ్డు, మద్రాసు. 36/39, ఎల్డర్ జాన్ వీధి, బెంగుళూరు.
బొంబాయి — కలకత్తా — ఢిల్లీ

ఐదువందల మంది జనాభాగల ప్రతి గ్రామంలో ఒక ప్రాథమిక పాఠశాల

విద్యాశాఖామంత్రి వివరణ: పద్దుకు అసెంబ్లీ ఆమోదం

రాయలసీమ ప్రత్యేక విశ్వవిద్యాలయ స్థాపనకు ఇది సమయంకాదని జవాబు

మదరాసు, జులై 19: "ఉపాధ్యాయులు అందులో ముఖ్యంగ ప్రాథమిక సెకండరీ స్కూళ్లలో పనిచేసే ఉపాధ్యాయుల జీతాలను న్యాయంగ తృప్తికరంగ సంస్కరించుట గూర్చి ప్రభుత్వం ఆలోచిస్తోంది. ప్రాథమిక పాఠశాల టీచర్లకు ప్రావిడెంటు ఫండ్ ఇన్సూరెన్సు కలిసిన ఒక స్కీమును అమలు జరిపిన వీరికి జాలవరకు మేలు జరుగగలదని అనుకుంటున్నాము. ముఖ్యమంత్రి, ఆర్థికమంత్రి అనతికాలంలో ఇందుకు పూనుకోగలరని విశ్వసిస్తున్నాను" అని విద్యామంత్రి శ్రీ యం. వి. కృష్ణారావుగారు అన్నారు.

ఫలహారాంతరం అసెంబ్లీ సమావేశం కొనగానే విద్యామంత్రి విద్యాశాఖ పద్దుపై జరిగిన చర్చకుసమాధానం ఇస్తూ ఇంకా ఇల్లా అన్నారు:

"ప్రయోజన కరము ప్రతిభాయుతమైన సూచనలు చేసినందుకు గౌరవ సభ్యులకు కృతజ్ఞుడను. మనలనెదుర్కొన్న సమస్యలను గూర్చి వివరాలైన ప్రణాళికలను రచించుటకు మాకు తగిన వ్యవధి లేదు. సెకండరీ విద్యను గూర్చి చాలా తరచు మార్పులు చేశామని విమర్శ ఉంది. ఈ విషయమై కొంత ఓర్పు అవసరం. స్వరాజ్యం వచ్చిన తర్వాత వాతావరణం మారింది. కొత్త భవనాలు, పాత భవనాలు ఉన్నవి పాత పునాదులపై కొత్త భవనాలు కట్టడం కొంత మరమ్మతు చేయడం తేటస్థించింది. మన సమస్యల పరిష్కారానికి ఇప్పుడే ప్రారంభం జరిగింది.

మనలను ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిర్దుష్టమైన, సమగ్రమైన కార్యక్రమం తయారు చేయుటకు వీలుకాలేదని సభవారికి తెలియబర్చదల్చాను. కార్యక్రమమును సభలోని, ఎదుట వున్న విద్యాప్రవీణుల సలహా సంప్రదింపులో చేయవలసి వున్నందున సహజంగ కొంత ఆలస్యమౌతుంది. స్వరాజ్యంవచ్చిన తరువాత మన దేశంలో వుంటున్న విద్యా విధానం చాల విమర్శకు గురి అయింది. జనమునకు తగినట్లు విద్యా సౌకర్యాలు లేవని అందరూ అంగీకరిస్తారు. అవసరాలకు జరిగిన పనికి వున్న లోపాలతో సమన్వయపరచి పరిచేయవలసి వుంటుంది. 1945 దామరా యూనియన్ లోని పార్టు 'ఏ' రాష్ట్రాలలో విద్యా క్రింద ఖర్చు 100% పెరిగింది. మన రాష్ట్రంలో 1946 నుండి విద్యామీద ఖర్చు రు 460 లక్షలనుండి 1952/53 వాటికి రు 11,95,02100 లకు పెరిగింది. ఉపాధ్యాయుల సంఖ్య గత దశాబ్దంలో క్రమక్రమంగ పెరుగుతూ వచ్చింది. అదనపు ఆదాయమార్గాలు చూడకుండా ఇంత ఖర్చును భరించలేని స్థితికి వచ్చాం. పన్నులద్వారా ఆదాయం తీయుటంలో గల చిక్కులు సభ్యులకు తెలిసివుంది. పరిమిత ఆదాయం తుమ పరిస్థితులు వున్నా విద్యనిమిత్తం నిరుటికన్న కోటి ఎక్కువవుంది. ఆర్థిక మంత్రి లోగడ తెలిపివున్నట్లు నాన్ గెజిటెడ్ ఉద్యోగుల పిల్లలకు విద్యా సౌకర్యములు వీలుగ చేసినందున విద్యా సంస్థలకు వచ్చే నష్టమునుభర్తీ చేయుటకు రు 60 లక్షలు కేటాయించినందున ఈ సంవత్సరం పెరుగుదలకు ఒక కారణం అయింది.

ఆర్థికస్థితికి అనుగుణంగ విద్యాపునర్నిర్మాణమును కొనసాగించవలసి వుంది. రచనాసంఘంవారు పంచవర్ష ప్రణాళికలో స్థూలంగ విద్యావిధానమును సూచించి వున్నారు. అది మనరాష్ట్రానికి కూడ వర్తిస్తుంది. మనవిధానం కూడ అదేమార్గంలో నడుస్తూనే వుంది. రాజ్యాంగం సూత్రం 45 ననుసరించి పదేళ్లలో పిల్లలందరికీ 14 ఏళ్లు నిండేవరకు ఉచితనిర్బంధ విద్య నివ్వాలనివుంది. మన విద్యావిధానంలో ఈ లక్ష్యానికి ఎక్కువ ప్రాధాన్యం వుంటుంది. ఈ విషయంలో ఏ పార్టీవారికి ఆక్షేపణలేదు అయితే ఈ కార్యక్రమం ప్రాథమిక విద్యక్రింద ఖర్చు ఎక్కువ అయితేగాని సాధ్యం కాదు. మనరాష్ట్రంలో ప్రాథమిక విద్యక్రింద వ్యయం 1946-47 నుండి 1951-52 కు రు. 890 లక్షలకు పెరిగింది. మొత్తం విద్యక్రింద అయ్యేఖర్చులో 69% ప్రాథమిక విద్యకు అవుతోంది.

ప్రభుత్వం నిరుడు రాజ్యాంగ సూత్రమును అమలుజరుపుట గూర్చి పరిశీలించివుంది. అప్పుడు మనరాష్ట్రంలో బడికి వెళ్లేయర్హుగల పిల్లలు 113 లక్షలున్నట్లు 71 లక్షల మందిని బోధన క్రిందికి తీసుకొని రావలసివున్నట్లు పదేళ్ళలో వీరిని చదువుక్రిందకి తీసుకొనివచ్చుటకు మొదటి సంవత్సరం 147 లక్షలు తరువాత ఏటేట ఖర్చు పెరుగుతూ ఆఖరు సంవత్సరంలో రు 1470 లక్షలు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. 36 విద్యార్థులకు ఒక టీచరు చొప్పున 10 ఏళ్లలో 3 లక్షల ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వవలసి వున్నట్లుకూడ తేలింది. ఇంకొకందరి టీచర్ల శిక్షణకు రు. 900 లక్షల ఖర్చు అంచనా వేయబడింది. మొదటిసంవత్సరం కోటిన్నర ఖర్చు చేయవలసివుండగ 1951-52 లో నామకరణ లక్షరు. కేటాయించి ఈ మొత్తమును స్కూళ్లు లేనిచోట స్కూళ్లు తెరచుటకుగాను జిల్లాబోర్డులకు విరాళంగ ఇచ్చారు అల్లాగే ఈ సంవత్సరం కూడ నామమాత్రంగ కేటాయించగలిగాము. ఈ సందర్భంలో ఈ రాష్ట్రంలో ప్రాథమిక, ఆధారవిద్యకొరకు జరిగినకృషిని తెలపటం మంచిదని నా ఉద్దేశ్యం. 1950 సంవత్సరం ఎలిమెంటరీ ఎడ్యుకేషన్, యాక్టువల్ల రాష్ట్రంలో ప్రాథమిక విద్యారంగంలో నూతన అధ్యాయం ప్రారంభమైంది. అప్పటి నుండి ప్రాథమిక విద్యాబాధ్యత ప్రయివేటు, స్థానిక సంస్థలకు వదలి పెట్టటం ప్రభుత్వ విధానమైంది. ఎజన్సీ ప్రాంతాల్లో మాత్రం ప్రభుత్వం కొద్దిగ స్కూళ్ళను నిర్వహిస్తున్నది. కొన్ని మరతులకు లోబడి స్థానిక సంస్థలు వారివారి ప్రాంతాల్లో నిర్బంధవిద్యను అమలు జరుపవచ్చును. 1945-46 కు పూర్వం 27 మునిసిపాలిటీలు మాత్రం ఈ మరతును అమలు జరిపాయి. కొన్ని జిల్లాలలో కొన్ని గ్రామాల్లో కూడ అమలుజరుపబడింది. 1945 కు పూర్వం ఇందు నిమిత్తం స్థానిక సంస్థలకు గ్రాంటుఏమీ ఇవ్వలేదు. 1945 లో ప్రభుత్వయుద్ధానంతర విద్యాభివృద్ధి స్కీమును తయారు చేసింది. దానిలో 10 ఏళ్లలో నిర్బంధ ప్రాథమిక విద్య అమలు ఒక మరతు వుంది. దాని ననుసరించి 1945-46 లో ఈ స్కీము అమలుకు కొన్ని వెనుకబడిన గ్రామ ప్రాంతాలను ఎంచారు. 1946-47 లో ప్రతి జిల్లాలో మరి కొన్ని గ్రామాలకు విస్తరింప జేశారు. మొత్తంమీద 1881 గ్రామాలలో ఈ స్కీము అమల్లో 1945 దరిములా నిర్బంధవిద్యావ్యాప్తికి అయ్యే ఖర్చులంతను ప్రభుత్వమే భరిస్తోంది. 1948-49 లో ఈ స్కీము వ్యాప్తిని నిలుపుదల చేసినా అమలు జరిగిన చోట అమలులోనే వుంది. తరువాత ప్రాథమిక విద్యపట్ల దృక్పథమే మారి ప్రాథమిక దశలో వృత్తి ప్రధానమైన ప్రాథమిక విద్య ప్రభుత్వమునకు లక్ష్యంగ మారింది. తదనుగుణంగ ప్రస్తుతపు ప్రాథమిక పాఠశాలలను, శిక్షణాలయమును ఆధారవిద్యాపద్ధతి క్రిందకు మారుస్తున్నాము. ప్రస్తుతం రాష్ట్రంలో 56 బేసిక్ ట్రైనింగు స్కూళ్ళు 607 బేసిక్ స్కూళ్ళు వున్నాయి. ఎయిడెడ్ యాజమాన్యముల క్రింద 27 స్కూళ్ళలో 2½ నుండి 5 ఏళ్ళ లోపు పిల్లలకు ఉద్దేశించి శిక్షణ ఏర్పాట్లు వున్నాయి.

1950 లో ప్రభుత్వం హిందుస్తానీ తాలీమీ సంఘ కార్యదర్శి ఇ. డబ్ల్యు. ఆర్యనాయగం అధ్యక్షతక్రింద ఆధార విద్యావిధానం ఎల్లా అమలు జరుగుతోందో పరిశీలించుటకు ఒక కమిటీని నియమించింది. ఆ కమిటీవారు విచారించి కొన్ని శిఫార్సులు చేశారు. వానిని ప్రభుత్వం పరిశీలిస్తోంది. బేసిక్ విద్యా విధానమును విమర్శించి తక్షణ కార్యక్రమమును సూచించుటకు ప్రభుత్వం ఒక అడ్ హాక్ కమిటీని నియమించింది.

ప్రాథమిక విద్యక్రింద అవుతున్న రు 715 లక్షల ఖర్చులో చాలభాగం సుమారు రు 490 లక్షలు ప్రయివేటు స్కూళ్లకు గ్రాంటుక్రింద అవుతోంది ఇందు నిమిత్తం ప్రభుత్వం స్థానిక సంస్థలకు రు 222.5 లక్షలు గ్రాంటు ఇస్తోంది.

అయిదు వందలకు పైబడిన జనాభాగల ప్రతి గ్రామంలో ఒక ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేయుట ఈ ప్రభుత్వం విధానమై వుంది. స్థానిక సంస్థలకు, ప్రయివేటుసంస్థలకుటీచింగ్ గ్రాంట్లు, బిల్డింగ్, గ్రాంట్లు, పరికరములకు, కరవు భత్యములకు గ్రాంట్లు నిర్వహణ గ్రాంట్లు మొదలగునవి ఇచ్చి ప్రాథమిక విద్యావ్యాప్తికి తోడ్పడుటగ కూడా ఈ ప్రభుత్వ విధానమై వుంది."

రాజ్యాంగ నిబంధనల ప్రకారం వడుచుకొనుటయే ప్రభుత్వ విధానంగ వుంటుంది. ప్రాథమిక పాఠశాలలను పరిస్థితులకు అనుగుణంగా సంస్కరించుట గూర్చి ప్రభుత్వం వారు పరిశీలిస్తున్నారు. సంతులమీద బడిని నగుపుటగూర్చి కూడ ఆలోచనలోవుంది. ఇందులకు టీచరుకు గ్రంథాలయ ఉద్యమంలాంటి జాతి ప్రబోధివృద్ధి కార్యములకు శక్తిని వినియోగించుటకు అవకాశం వుంటుందనికూడ భావిస్తున్నాము. ఈ సందర్భంలో పాఠశాల భవనాలనిర్మాణ వ్యయంగురించి కూడ పునర్విమర్శ చేయవలసి వుందని నా అభిప్రాయం.

రాష్ట్రంలో ప్రస్తుతం 1948 సంవత్సరపు పరిష్కృత సెకండరీ విద్యా విధానం అమల్లోవుంది. స్వాతంత్ర్యం వచ్చినతరువాత పరిస్థితులకు అనుగుణముగ విధానం తయారైంది. సెకండరీ విద్యావిధానంగురించి ఇండియాప్రభుత్వం ఇటీవల డా॥ ఏ. లక్ష్మణస్వామి మొదలియార్ అధ్యక్షతను నియమించిన కమిటీ శిఫార్సులకు వేచివుండటం మంచిదని అనుకుంటున్నాము.

ధనాభావంవల్ల విశ్వవిద్యాలయ విద్య ప్రాంతీక విద్యనిమిత్తం ప్రభుత్వం ఎక్కువఏమీచేయలేకపోయింది. ప్రయివేటువ్యక్తులు సాంకేతిక విద్యా సంస్థలను స్థాపిస్తున్నందుకు ప్రభుత్వం చాల కృతజ్ఞతతూపి వారికి తగినంత ప్రోత్సాహమును ఇస్తోంది.

ఈ సంవత్సరం వయోజనవిద్యా నిమిత్తం రు 7 లక్షల 54 వేలు కేటాయించబడింది.

ఈ సంవత్సరం ప్రతిజిల్లాలో 1948 సం॥ పు లైబ్రరీ చట్టముక్రింద లైబ్రరీ సర్వీసును విస్తరింప చేయుటకు సంకల్పించింది.

ఈ సందర్భంలో విద్యాభివృద్ధికి ఎక్కువగ వినియోగించవలసి వున్నదని అన్నారు.

తరువాత చర్చకు విద్యామంత్రి శ్రీ యం. వి. కృష్ణరావుగారు సమాధానం ఇచ్చినమీదట కోతతీర్మానాన్ని, అసెంబ్లీవారు నిరాకరించి అసలు పద్దును ఆమోదించారు.

శుక్రవారం మధ్యాహ్నం అసెంబ్లీ సమావేశమైనప్పుడు పోలీసు పార్టీ నాయకుడు డా॥ కె. వి. మోహన్ (త్రిశూల్-పోలీసు): "విద్య డిమాండ్" పై మాట్లాడుతూ, ప్రస్తుతవిద్యా విధానము భారతీయ సంస్కృతికి తగినట్లుగ లేదన్నారు.

ప్రభుత్వ విద్యావిషయంలో ప్రత్యేకంగ బాధ్యతవహించకుండ సహాయ సంస్థలకు వదలివేయుట విద్యాభ్యాసం సరిగ జరుగుటలేదు. సహాయ సంస్థల మేనేజర్లు విద్యార్థులను, ప్రభుత్వాన్ని ఉపాధ్యాయులను మోసంచేస్తున్నారు. విద్యాసంస్థలు వ్యాపారసంస్థలుగ మారిపోయాయి. కనుక సహాయవిద్యా సంస్థల నిధానం వుండకూడదు. జిల్లాబోర్డులు టీచర్లకు సరిగాతగతాలుకూడ ఇవ్వలేకుండా ఉన్నాయి. మూగ, చెవిటి వారికిగాను ఇంకా ఎక్కువస్కూళ్ళను ప్రారంభించాలి. విశ్వవిద్యాలయ విద్యనురించి ఇండియా ప్రభుత్వం వారు నియమించిన కమిటీవారి శిఫార్సులను అమలుజరపాలి. ప్రాథమిక విద్యబాధ్యతను ప్రభుత్వమే వహించాలి. మేనేజమెంటు స్కూళ్ళు పోవాలి విద్యాభివృద్ధికి జిల్లావారీగ కవున్సిళ్ళను ఏర్పాటుచేసి ప్రాథమిక విద్యను వారికి వదలాలనిఅన్నారు.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి (తిరువన్నామలై- కాంగ్రెసు): ఇ. యస్. ఎస్. ఎల్. సి. బారిని హైయ్యర్ గ్రేడ్ ట్రయినింగ్‌లో చేర్చుకొనుట అంతమంచిదికాదు. వారికి ట్రయినింగునకు కావలసిన పునాదివుండటంలేదు. నాలుగుసార్లకు మించి యస్. యస్. యల్. సి. పరీక్షకు కూర్చొనకూడదనే నియమమును రద్దు చేయాలి పని చేసుకుంటూ చదువుకొనేందుకు వీలుగ కళాశాలల వేళలను మార్చి ప్రవేటుగ డిగ్రీ పరీక్షలకు హాజరవుటకు వీలు కలిగించాలి.

శ్రీ సి. పుల్లారెడ్డి: [కమ్యూనిస్టు-నందికొట్కూరు] రాయలసీమలో విద్యా సౌకర్యాలు చాల తక్కువగ వున్నాయి. 6 లక్షలమంది మాత్రం రాయలసీమలో ప్రాథమిక పాఠశాలలకు వేడుతున్నారు. సెకండరీ ప్రయివేటు విద్యకు అయ్యేఖర్చు 9 కోట్లలో 93 లక్షల వరకు మాత్రం రాయలసీమలో ఖర్చు అవుతోంది. రాయలసీమ అంతకు ఎంత ఖర్చు అవుతోందో దాదాపు అంత ఒక్క నగరములోనే ఖర్చు అవుతోంది. రాయలసీమలో 6 కాలేజీలలో చదువుతున్నంత మంది దక్షిణాదిన ఒక్క జిల్లాలో 8 కాలేజీలలో చదువుతున్నారు. రాయలసీమలో-ఒక్క పోస్టు గ్రాడ్యుయేటు తరగతులు లేవు. అనంతపురంలో పెయ్యి మంది దరఖాస్తు చేసుకుంటే నాలుగు మందలను మాత్రం చేర్చుకున్నారు. సీట్లను ఎక్కువ చేయమని కోరాం. ఏమిచర్య తీసుకున్నారో తెలియదు. టెక్నికల్ విద్యావిషయం కూడ అల్లాగేవుంది. అనంతపురం ఇంజనీరింగ్ విద్యార్థులు పాలుకు రెండుసార్లుపరీక్ష నిమిత్తం మదరాసుకురావలసి వస్తోంది. ఈ ప్రభుత్వం రాయలసీమలో విద్యాభివృద్ధికి శ్రద్ధ వహించలేదు. కనుకనే రాయలసీమకు ప్రత్యేకంగా విశ్వవిద్యాలయం కావాలని కోరుతున్నాం. రాయలసీమకు ప్రత్యేకంగా వైద్య కళాశాల, వ్యవసాయ కళాశాల కావాలని కోరుతున్నాం.

శ్రీ హెచ్. వి. అరిగాడర్ [నీలగిరులు-స్వతంత్ర]: "వెనుకబడిన జాతులకు విద్యా సౌకర్యాలను కలిగించి వారిని పైకి తీసుకొని రాకపోతే చాల ప్రమాదం రాగలదు. బాలురకు, బాలికలకు కళాశాలలో ప్రవేశం నిరాకరించకూడదు.

శ్రీ వి. శివప్రకాశం [తుంబూరు-కాంగ్రెస్సు]: 14 ఏళ్లు వచ్చేవరకు పిల్లలకు నిర్బంధ ప్రాథమిక విద్య గరపుటకు ప్రభుత్వము తగు చర్యలు తీసుకోవాలి (ప్రస్తుతం లోపభూయిష్టంగ వున్న విద్యా విధానం యాదృచ్ఛికంగ మారాలి. సంపాదించుకుంటూ చదువుకొనేందుకు సౌకర్యాలు కలుగచేయాలి.

శ్రీ రంగస్వామి రెడ్డియార్ [తురయూర్-స్వతంత్ర]: ఈ సంవత్సరం మెడికల్ కళాశాల ప్రవేశం కోసం 1500 దరఖాస్తు వచ్చినట్లు అందులో సగంమందిని నిరాకరించినట్లు తెలుస్తున్నది. ఈ సంవత్సరం ప్రవేశ నిబంధనలు ఏమిటో తెలియదు. రాష్ట్రంలోని అన్ని కులాలవారికి విద్యా సంస్థలలో ఉద్యోగాల విషయాలలో న్యాయం కలుగచేయాలి. 1951 వరకు విద్యా సంస్థలలో ప్రవేశమునకు కమ్యూనల్ జి. ఓ. అమల్లోవుంది. కాని తరువాత కమ్యూనల్ జి. ఓ. రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు తీర్పు యిచ్చింది. తరువాత రాజ్యాంగం సవరించబడింది. తరువాత మదరాసు ప్రభుత్వం ప్రస్తుతం అమల్లోవున్న రిజర్వేషన్ స్కీమును అమలు జరిపింది. ఈ స్కీము రాజ్యాంగసవరణ ఉద్దేశ్యమును అమలు జరుపుటలేదు. ప్రభుత్వం మరల కమ్యూనల్ జి. ఓ. ను అమలు జరపాలి.

[హైదరాబాదు-కాంగ్రెసు] శ్రీ ఎన్. రామకృష్ణ అయ్యర్: ఇ. ఎస్. ఎస్. యల్. సిని రద్దుచేయాలి. ఆధార విద్యాభివృద్ధికి ప్రభుత్వం శీఘ్రంగ చర్యలు తీసుకోవాలి. శీర్షిక అభివృద్ధి కార్యక్రమం అమల్లోవున్నచోట స్కూళ్ళన్నింటిని బేసిక్ స్కూళ్లగ మార్చాలి.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్యగారు:- [సత్రవపల్లి-స్వ] "మన రాష్ట్రంలో విద్యా విధానం చూస్తే చదువుకొన్నవాడు మళ్ళీ చదువుకోవలసిన స్థితికి వస్తున్నాడు. ఎందుకనగా చదువుకొన్నవానికి ఉద్యోగం దొరకడంలేదు. విశ్వవిద్యాలయాల్లోకూడా స్థానాలు లభించడంలేదు. రాయలసీమకు ప్రత్యేక యూనివర్సిటీలేదు. రాయలసీమ విద్యాసంస్థలు మదరాసు యూనివర్సిటీకి అనుబంధంగా ఉన్నవి. వాటిని వృద్ధి పరచమని యూనివర్సిటీని కోరితే ఆంధ్ర ప్రాంతంలో ఉన్నవని అశ్రద్ధ చూపుతున్నారు. మదరాసు విశ్వవిద్యాలయానికి అనుబంధంగా నుండే కారణంవల్ల ఆంధ్రయూనివర్సిటీకూడా శ్రద్ధ తీసుకోడంలేదు. అందుచేత మాటి స్థితి అధ్వాన్నముగా నున్నది. ప్రభుత్వము రాయలసీమ విద్యా సంస్థలను ఆంధ్ర విశ్వవిద్యాలయానికి చేర్చాలి. మన విద్యా విధానం స్వయం జీవనం చేసుకోగల శక్తిని ప్రసాదించునదిగా నుండాలి. టెక్నికల్ విద్యా శిక్షణము 4 లేదా 5 యేండ్లకాలం జరుగుతున్నది. ఒకటి రెండు యేండ్లలో పూర్తి చేయగల టెక్నికల్ తరగతులు కూడా ఏర్పాటు చేయాలి. కన్నిమూరా లైబ్రరీలో తెలుగు గ్రంథాల సంఖ్యను పెంచాలి. పరిపాలనా విధిజన జరగాలని కొందరంటున్నారు. విద్యామంత్రికి తన బోర్టుఫోలియోలో ఆంధ్ర ప్రాంతానికి సంబంధించినంత వరకు మాత్రమే అధికారమిచ్చి తదితర ప్రాంతాలపై అధికారం శ్రీరామ్నాయుడు రాజాగారికి శ్రీ రాజాజీ ఒప్పచెప్పియున్నారు. అయితే పైకి మాత్రం మొత్తం బాధ్యత విద్యామంత్రిదే అవుతుంది శ్రీ రామ్నాయుడురాజా మంచితనమైనా చేస్తే ఆశక్తి ఆయనకు దక్కుతుంది. చెడుగు ఏమైనా జరిగితే విద్యామంత్రి చేతిమీదుగా తీసుకోవాలి. విధిజన విషయ ఫలితం ఇందినిలో నే తెలుస్తోంది.

శ్రీ అనంతపాయిగారు విద్యాశాఖ డిమాండును బలపరుస్తూ ఉపాధ్యాయుల స్థితి వృద్ధిపరచడం అవసరమన్నారు. ఉపాధ్యాయుల జీతాలు పెంచడం ప్రస్తుతం సాధ్యంకాదని ప్రభుత్వం వారు చెప్పినారు. ప్రభుత్వము ఈ పైఖరి మార్చుకొని ఉపాధ్యాయులయెడ సానుభూతి కలిగి వ్యవహరించాలని కోరారు.

శ్రీ ఆర్. నారాయణగారు ప్రతిశాఖాలో హరిజన్ హాస్టలు మేనేజరు నిర్వహించే పద్ధతినిశాశ్వతంగా ప్రభుత్వమే నిర్వహించాలి. హరిజనులను విద్యాబివిషయం సౌకర్యాలులేక యింకా అష్టకష్టాలు పడుతున్నారు వాటిని తీర్చి ప్రభుత్వ సహాయ్య పడాలి. వెనుకబడ్డ యితర జాతులకు కూడా జీతాలులేక చదివే సౌకర్యం కలుగజేయాలి.

శ్రీ స్వయంప్రకాశంగారు: రాష్ట్రములో సాంకేతిక విద్యాసంస్థలలోనే గాక ఆర్టు కాలేజీలలో కూడా స్థానాలు లభించడం కష్టంగా ఉంది. విద్యార్థులు ప్రవేశం పడగలుటానికి విశేషంగా ధనవ్యయము ప్రయాసానికి లోనై నప్పటికీ వారికి స్థానాలు లభించకున్నవి. ప్రభుత్వం వారు ప్రైమరీ సెకండరీ విద్యాలయాలు పెంచిన విధముననే కాలేజీల సంఖ్య కూడా పెంచి విద్యార్థుల కష్టము నివారించాలి. ప్రభుత్వము యస్. జి. ఓలు పిల్లలకు యిటీవల ఏర్పాటుచేసిన విద్యావసతులు వెనుకబడ్డ జాతుల వారికికూడా వర్తింపచేయాలి. ప్రాంతీయ విద్యాసంస్థల ఉపాధ్యాయులకు యింక్రిమెంటు సదుపాయం యివ్వబడుతోంది.

శ్రీ పసల సూర్యచంద్రరావుగారు:- ఇంతి వరకు విద్యావిధానంపై చాలా వాదోపవాదములు చాలా జరిగినవి. కాకు తెలిసినంత వరకు యీ బేసిక్ విద్యా విధానముచాలావ్యత్యస్థముగా నున్నది. విద్యా విధానంవల్ల మనం చాలా పురోగమించ వలసి యుండగా విద్యార్థులు నేర్చుటలో వలసిన అవసరం కాపడం చాలా మన దురదృష్టమనవలెను. ఆదాయవ్యయ పట్టికలలోకళల సంగీతమునకు నాట్యమునకు గ్రాంటు లేక పోవడం చాలా గొప్ప లోటు. విద్యావిధానంలో కళలకు యే సహకారం లేక పోవడంతో భవిష్యం. కేంద్ర నాట్యశాలలు ఏర్పాటు చేస్తామని వెనుకటి ప్రభుత్వం వాగ్దానం చేసింది. ఈ ప్రభుత్వం ఎలా కొంతైనా కళలకు పోత్రహింపగలదని ఆశిస్తున్నాను.

అంతటితో సమావేశం శనివారం ఉదయానికి వాయిదావేయబడింది.

శ్రీకాకుళంజిల్లా వ్యవసాయ కూలీల దుస్థితి

బంజరుభూము లిచ్చి తోడ్పడాలని రెవెన్యూమంత్రికి విజ్ఞప్తి

మద్రాసు, జులై 19: శ్రీకాకుళం జిల్లా హరిజన వ్యవసాయ కూలీలు నిరుద్యోగంవల్లనూ, భూక్షామ కాలనివల్లనూ పడుతున్న కష్టాలను వివరిస్తూ మద్రాసు శాసన సభలో వీరుపల్లి ప్రతినిధి శ్రీ పోతుల సున్నయ్యగారు ఈ వేళ రెవెన్యూ మంత్రి మాణిక్యవేలు నాయకర్ గారికి ఒక నివేదికను సమర్పించారు.

అక్కడ ఊరికి దూరంగా పడి ఉన్న బంజరు భూములను సాగు చేసుకు నేందుకు హరిజనులకు ఇప్పించటం, వారు సాగు చేసుకుంటుండగా ఇతరులు ఆక్రమించుకుని ఉన్న భూములను తిరిగి వశపరచటం మొదలైన చర్యలను తీసుకుని ప్రభుత్వంతోడ్పడాలని విజ్ఞప్తిచేశారు.

రెవెన్యూ మంత్రిగారు సావధానంతో విని తగిన సహాయం చేస్తామని హామీనిచ్చారు.

ప్రెస్ గ్యాలరీలో పోలీసు వుద్యోగి

మద్రాసు, జులై 19: నేడుఅసెంబ్లీలో ఎడ్యుకేషన్ డిమాండుపై చర్చ జరుగుతుండగ ప్రెస్ గ్యాలరీలో పోలీసు ఉద్యోగి వుండుట ప్రతిపక్షం నుండి ఆక్షేపణకు కారణమైంది.

కమ్యూనిస్టు నాయకుడు శ్రీ తరిమెల నాగిరెడ్డి శ్రీ గోపాలమీనన్ ప్రసంగించుచుండగ లేచి ప్రెస్ గ్యాలరీలో పోలీసు ఉద్యోగి కూర్చున్నాడనీ సభలో పోలీసు సి. ఐ. డి. లు వుండటం సభ సమర్థ్యాదకు భంగకరమే కాకుండా ముఖ్యమంత్రి లోగడ ఇచ్చిన హామీకి విరుద్ధంగ జరుగుతోందని కనుక స్పీకరు ప్రెస్ గ్యాలరీలో విలేఖరులు కానివారు వెళ్ళకుండా చూడాలని విచారించవలసిన కోరారు.

అప్పుడు అధ్యక్షస్థానంలో వున్న డిప్యూటీ స్పీకరు ప్రెస్ గ్యాలరీలో విలేఖరులు కానివారు వుండకుండా దర్యతీసుకోవలసినదని అన్నారు.

విద్యామంత్రి శ్రీ కృష్ణారావుగారు, లేచి మళ్ళీ యీ అంశం ఉపన్యాసములు వ్రాసేందుకు నియమించబడిన ఉద్యోగి అయివుండవచ్చని అన్నారు.

శ్రీ నాగిరెడ్డి: ఉపన్యాసములను వ్రాసుకొనేందుకు నియమించబడిన ఆక్షేపణలేదనీ అయితే అట్టి వారు వారికొరకు నియమించబడిన స్థానములలో కూర్చోవాలి. ప్రెస్ గ్యాలరీలో పోలీసుఉద్యోగులుండ్రాదంటేఇలాంటి సమాధానం మంత్రిగ వున్నవారు ఇవ్వతగిందికాదు.

డిప్యూటీ స్పీకరు: ప్రెస్ గ్యాలరీలో ఇతరులు ఎవరూ లేకుండా చూస్తాం.

స్పీకరు శివషణ్ముగంపిళ్ళై మధ్యాహ్న సమావేశంలో ఈ విషయమై తాము దర్యాప్తు చేశారనీ, పత్రికా విలేఖరులవద్ద కూర్చున్నాడనీ సి. ఐ. డి. కాదనీ, ఒక సబ్ ఇన్ స్పెక్టరు మూర్తీలో సరదాగావచ్చి అక్కడ కూర్చున్నాడనీ తెలిపారు.

స్టేట్ ఇన్సూరెన్సు స్కీము

మదరాసు, జులై 19. స్టేట్ ఇన్సూరెన్సు స్కీమును మొదట కోయంబత్తూరులో పరిశీలనగా అమలుజరపడానికి మదరాసు ప్రభుత్వంనిర్ణయించింది.

వయోజన విద్యాపరిషత్తు నివేదిక

ప్రథమ దక్షిణ భారత వయోజన విద్యాపరిషత్తు తాలూకు చర్చలు, సిఫార్సులు, వున్న ప్రథమ నివేద



ఈ విశిష్టమైన "ట్రై సైకిల్"-మీ పిల్లలకు పంపండి. ఇది ఉత్తమమైనది. కొత్తది. దరలు రు 25/-లు నుండి రు 15 లకు తగ్గించబడినవి. రైలుధర్తి సుమారు 1/8/- వెంటనే ఆర్డరివ్వండి మీ దగ్గరి రైల్వేస్టేషనుబ్రాయండి.

Jupiter Trading Co.
P. Bog. 16602, Calcutta-4.

పోలీసు డిపార్టుమెంటు

(సైదు సర్వీసువాళ్ళు)

వేలం నోటీసు

సైర్ టెండరు యం. డి. వి. 792 (నవంబరు 1941) కాకినాడ నెం. 99 మూర్యారావుపేట, సైర్ స్టేషన్‌వద్ద 81-7-52 తేదీ మధ్యాహ్నము 2 గంటలకు బహిరంగ వేలములో కాకినాడ డిస్ట్రిక్టు సైదు ఆఫీసరుచే విక్రయించబడును. ఇతర వివరములకు సబ్ ఆఫీసరు-మద్రాసు సైదుసర్వీసు కాకినాడ, వారికి వ్రాయండి.

ఏ. రాధాకృష్ణమూర్తి,
డిస్ట్రిక్టు సైర్ ఆఫీసరు, కాకినాడ,

ఆయుర్వేద ఇంజక్షనులు
సుప్రసిద్ధ ఆయుర్వేద వైద్యులు పండిత శ్రీ కృష్ణమాచార్యులు
వారి పైకాం. దత్తమండలములు
వెంకటరమణ మెడికల్ హాల్
కార్ల రోడ్డు విజయవాడ
ఉత్తర్వోత్తర పంపుల్లు కావలయును
ప్రసిద్ధ మెడికల్ స్టోర్సు, కర్నూలు: ఏ. కృష్ణాచారుగారు, పరవస్తు వేంకట వరదాచార్యగారు. పిఠాపురం: శ్రీ పరమాత్మ ఫార్మసీ, మరియు.

టెండరు నోటీసు

పేరు గాంచినట్టియు, చాల కాలముగ వ్యాపారము చేయుచున్నట్టియు ఘరములనుండి యీ దిగువ పనులకు వీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి.

(1) 1952-53 సంవత్సరమున విశాఖపట్నము, కాకినాడ, మద్రాసు, కడలూరు, నాగపట్నము, తూత్తుకుడి రేవులలో కింద్రి అమోనియా పల్ ఫెట్ ఘరుకులను దించుట.

(2) సదరు పరుకులను తమ గిడ్డంగులలో భద్రపరచి, జాయింట్ డైరెక్టరు ఆఫ్ అగ్రికల్చర్ వారి ఉత్తర్వుల ప్రకారము రైలు లేక లారీలమీద వివిధ ప్రదేశములకు రవాణా చేయుట.

(3) టెండర్లు, జాయింటు డైరెక్టరు ఆఫ్ అగ్రికల్చరు నెం. 2 క్లబ్ హౌస్ రోడ్డు, మద్రాసు-2 అడ్రెసుకు 25-7-52 తేది మధ్యాహ్నం 2 గంటలలోగా చేరువట్లు పంపవలెను. టెండర్లు అదేదినము సాయంత్రం 4 గంటలకు తెరువబడును.

(4) ఆ తేదీకి దరిమిలా వచ్చిన టెండర్లు గమనింపబడవు.

(5) టెండరరు తమ బ్యాంకు రిఫరెన్సులను ఆయా రేవులలో తమకు గల గిడ్డంగుల వైశాల్యమును, అడ్రెసును తెలుపవలెను.

(6) "పి. డిపాజిట్సు & అడ్వాన్సెస్-సీలిల్ డిపాజిట్సు - రిసిప్టు డిపాజిట్సు" అను అకౌంటు హెడ్ క్రింద రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా మద్రాసులో గాని, గవర్నమెంటు ట్రెజరీలో గాని పైన 6-వ పేరాలో తెల్పిన అకౌంట్ హెడ్ క్రింద చెల్లించవలెను. ఈ మొత్తమును 6-వ పేరాలో సూచించిన ప్రకారము చెల్లించిన రు. 100/-లును కంట్రాక్టు సక్రమ నిర్వహణకు గాను సెక్యూరిటీ డిపాజిట్టుగా వుంచుకొనబడి, కంట్రాక్టు తృప్తికరముగా పూర్తిచేసినమ్మట మాత్రమే వాపసు యివ్వబడును. ఈ డిపాజిట్టుకు వడ్డీ ఉండదు.

(7) ఆమోదింపబడిన టెండరరు రు. 1-8-0 స్టాంపు కాగితముమీద నిర్ణయించిన ఫారములో ఒక అగ్రిమెంటు వ్రాసి యివ్వవలెను.

(సం) వి. యం. లక్ష్మీపతి,
జాయింటు డైరెక్టరు ఆఫ్ అగ్రికల్చర్

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, Madras.

రాష్ట్ర సాధనోపాయం

ఆంధ్రులకు కేంద్రమంత్రి కిద్వాయ్ సలహా

(స్వకీయ విలేఖరి)

విజయవాడ, జూలై 19. "ఆంధ్రులు నిజంగా రాష్ట్రం కావాలనుకొంటే, అది పండితనెహ్రూ ద్వారాగాని, మరెవరి ద్వారాగాని రాదు. తమలో తాము ఒక అంగీకారానికివచ్చి, యీ విధంగా రాష్ట్రం యేర్పాటు చేయండి అని ముందుకువచ్చి అడిగినప్పుడే రాష్ట్రం వస్తుంది" అని కేంద్ర ఆహార శాఖామంత్రి రఫీ అహమ్మద్ కిద్వాయ్, యీ ఉదయం గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లో మద్రాసు వెడుతున్న సందర్భమున యిచట పత్రికా విలేఖరులతో సంభాషిస్తు చెప్పారు.

ఇప్పటికి ఆంధ్రరాష్ట్రం యేర్పడే అవకాశ మేమైనా ఉన్నదా అని ప్రశ్నించగా కిద్వాయ్ యిలా సమాధాన మిచ్చారు.

"లోగడ కాంగ్రెసు ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన పనివంటనే, భాషా రాష్ట్రాలను నిర్మించి ఉండవలసింది. కాని యిప్పుడు భాషా రాష్ట్రాల సమస్య వివాద భూయిష్టంగా తయారైంది. ఆంధ్రరాష్ట్రం విషయంలో అంశా సిద్ధమై, తీరా రాష్ట్రం యేర్పడ బోతున్న సమయంలో, అంతక్రితం జె. వి. పి. రిపోర్టు అంగీకరించిన ప్రకారంగాను మద్రాసు నగరం విషయమై మాట తప్పినందున, రాష్ట్ర నిర్మాణ ప్రయత్నం విరమింప బడింది.

ఆంధ్రులు, రాష్ట్రమునకు సంబంధించిన వివాదమును ముందుగా తేల్చుకొని, రాజధాని, మద్రాసు నగరం మొదలగు వివాదాలను సామ్యదమిదా పరిష్కరించుటలో గలరని నే నాశిస్తున్నాను" అని కిద్వాయి అన్నారు.

శ్రీ యుతులు తిరుమలరావు, అప్పికట్ల జోసెఫ్, మద్ది సుబ్రహ్మణ్యం, మొదలగువారు, పబ్ కలెక్టరు శివ సుబ్రహ్మణ్యం, డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు యం. ఇ. రెడ్డి జి. సప్లయి ఆఫీసరు వర్సారెడ్డి గారలు రైల్వే అధికారులు స్టేషన్‌కువచ్చి మంత్రి గారిని దర్శించారు.

ఆంధ్ర రాష్ట్రోద్యమం

త్వరలో విజయవాడ సోషలిస్టుల సత్యాగ్రహం

విజయవాడ, జూలై 18: స్వామి సీతారాం ఆంధ్ర రాష్ట్రోద్యమాన్ని బలపరచే నిమిత్తం, త్వరలో నే విజయవాడలో సత్యాగ్రహం చేయుటకు విజయవాడ పట్టణ సోషలిస్టుపార్టీవారు నిశ్చయించుకొన్నారు.

మొన్న బుధవారంనాడు బి. హెచ్. కోటేశ్వర్రావుగారి అధ్యక్షతన యిక్కడ జరిగిన పార్టీ కార్యవర్గ సమావేశంలో, సత్యాగ్రహ సన్నాహాలు చేయడానికి శ్రీ యుతులు కాంపిల్లి తాతబాబు, బి. హెచ్. కోటేశ్వర్రావు, శంకర కృష్ణమూర్తి, కె. సత్యనారాయణ, ఈమని కోటేశ్వర్రావు ఈ 5 గురు సభ్యులతో ఒక సబ్ కమిటీ యేర్పాటు చేయబడింది. పార్టీ తరఫున కాంపిల్లి తాతబాబు, బి. హెచ్. కోటేశ్వర్రావు గారలు సభ్యులు. త్వరలో భీమవరం వెళ్లి, విజయవాడలో తాము సంకల్పించిన సత్యాగ్రహ వివరాలను వారితో చర్చిస్తారు.

రామన్న పురపాలక ఎన్నికలలో పాల్గొను విషయంలో కాంగ్రెసు, కమ్యూనిస్టు, కులతత్వివాదులు మిన హాగా యున్నవారితో సంప్రదింపులు జరుపుటకు శ్రీ యుతులు శంకర కృష్ణమూర్తి (కన్వీనరు), వారాబంకా కోటేశ్వరరావు, బి. హెచ్. కోటేశ్వరరావు, ఎ. వి. బి. పోమయాజులు, కర్లపాటి సత్యనారాయణగారలతో ఒక ఉపసంఘాన్ని నియమించారు. (స్వ. వి.)

ఆంధ్రరాష్ట్రం-ఉపవాసవ్రతాలు

భీమవరం, జూలై 19: శ్రీమతి కృష్ణవేణమ్మగారి ఉపవాసదీక్ష రెపటితో రెండు వారాలు పూర్తి అవుతుంది. ఇంతవరకు ఆమె 9 పౌనుల బరువు కోల్పోయారు. కడపజిల్లా వాస్తవ్యులు కె. సుబ్బారెడ్డిగారు రెపటినుంచి ఒకవారం రోజులపాటు ఉపవాసదీక్ష ప్రారంభిస్తారు.

108 యేండ్ల వృద్ధురాలు శ్రీమతి కనకలక్ష్మమ్మగారు 26 వ తేదీన సత్యాగ్రహం చేయుటకు నిశ్చయించారు. ఆమె 27 వ తేదీనుంచి వారం రోజులపాటు ఉపవాసం చేస్తారు.

కలరా మశూచికాలకు సులభ ఔషధాలు

నెల్లపట్నం, జూలై 19. త్రిబాల రాజమహర్షి ఇల్లా వ్రాస్తున్నారు: ఆంధ్రదేశం పలుప్రాంతాలలో కలరా, మశూచిక జాడ్యాలు ప్రబలంగా వున్నట్లు పత్రికలవల్ల తెలుస్తున్నది. వీటికి సులభమైన ఔషధాలు తెలుపుతాను.

కలరా కగిలిన అనుమానం కలిగిన వెంటనే మిరియాలను వేయించి పొడిచేసి, చిటికెడు పొడుమును తేనెతో రంగరించి పుచ్చుకొంటే వెంటనే నయమవుతుంది.

మశూచికం విషయంలో, చుట్టుపట్ల ఈ వ్యాధి వున్నట్లు తెలియగానే గానీ, వ్యాధికివాండగా జ్వరం తగలడంతోడనేగానీ ఉత్తరిణీలకు రసం తీసి ఔన్సు మోతాదు పుచ్చుకొంటే చాలు. వ్యాధి నిరోధానికీ, నివారణకూ కూడా ఉపయోగిస్తుంది.

ప. గోదావరిజిల్లా ఆయుర్వేద వైద్య మండలి

వార్షికోత్సవము

ఏలూరు, జూలై 18: ప. గోదావరి జిల్లా ఆయుర్వేద వైద్యమండలి వార్షికోత్సవం యీనెల 13 వ తేదీ సాయంత్రం ప్రతివాది భయంకర రంగాచార్యులుగారి అధ్యక్షతన జరుపబడింది. జిల్లా బోర్డు అధ్యక్షులు మూగంటి సీతారామదాసు ఎం. ఎల్. సి, గారు సభలో ప్రారంభోపన్యాసం చేశారు.

సీతారామదాసుగారు, ఆయుర్వేద వైద్యము, మనదేశ సంప్రదాయమువలన తగినవైద్యమని, దీనిలకు అందుబాటులో ఉన్నదిని, జిల్లాబోర్డులో ఎక్కువ వైద్యశాలలు ఆయుర్వేద చికిత్సనిస్తున్నవని, ఆయుర్వేద వైద్యమును ప్రోత్సహించుట ప్రభుత్వవిధి అని, ఆయుర్వేదవైద్యుల యిబ్బందులను తొలగించవలెనని అర్థించుటకు ప్రభుత్వంవద్దకు వెళ్ళి రాయబార సంఘమునకు తాను వాయకులుగా ఉండెదనని చెప్పారు. తరువాత అగ్నిహోత్రము విజయపార్థసారథి ఆచార్యులుగారు, వస్తాదు వంకటస్వామి నాయుడుగారు, ఉప్పలూరి పట్టాభిరామయ్యగారు ఆయుర్వేద ఔషధులను మద్యపాననిషేధ చట్టమునుండి తొలగించవలెనని కోరుచూ, ప్రభుత్వం యల్. ఐ. యం కోర్సును ఎత్తివేసినందుకు అసమ్మతి తెలిపారు.

52-53 సం॥ రానికి యీ దిగువ వారితో కార్యనిర్వాహక వర్గాన్ని ఎన్నుకొన్నారు.

అధ్యక్షులు. శ్రీ ప్రతివాది భయంకర రంగాచార్యులు, ఉపాధ్యక్షులు శ్రీయుతులు బల్లా వరసింహమూర్తి, మొగల్ మస్తాన్‌సాహెబ్, కార్యదర్శి శ్రీ పెద్దింటి వెంకటాచార్యులు, సహాయకార్యదర్శి శ్రీ పుల్లాభట్ల వెంకటకృష్ణమూర్తి.

స్థాయీసమితి సమావేశం

18 వ తేదీ మధ్యాహ్నం 2 గం॥ లకు జిల్లా వైద్యమండలి కార్యనిర్వాహక, స్థాయీసమితి సమావేశము అంజుమాన్ లైబ్రరీలో వస్తాదు వెంకటస్వామినాయుడుగారి అధ్యక్షతన జరిగినది. వైద్యమండలి సభ్యులు డా॥ రాజలింగఆరాధ్య, గండికోట శ్రీనివాసరావు, జంకాపత్తీ రాజగార్ల అకాల మరణమునకు సంతాపము వెల్లడిస్తూ తీర్మానం చేశారు. రాబోవు సంవత్సరమునకు ఆదాయవ్యయ పట్టికను ఆమోదించారు. మద్యనిషేధ చట్టమునుంచి ఆపవారిష్టములను తొలగించవలసిందిగాను, యింతవరకు రిజిస్టరుకాని వైద్యులను రిజిస్టరు చేయించవలసినదిగను ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. యల్. ఐ. యం. కోర్సును ఎత్తివేసినందుకు విరసన తెలిపారు.

ఆంధ్రదేశమందలి ఆయుర్వేద కళాశాలలకు పూర్తిగ్రాంటుయిచ్చి వాటిని సమగ్రమైన ఆయుర్వేద కళాశాలలుగా మార్చాలని కోరారు. (ఎ. వి.)

రేణిగుంట ఆర్. ఎం. ఎస్. అసిస్టెంటు సార్టరు అరెస్టు

ఇన్సూర్‌కవరులో 150 రు మాయమైన సందర్భంలో

తిరుపతి, జూలై 18: రేణిగుంట స్టేషన్ ఆర్. ఎం. ఎస్. అసిస్టెంటు సార్టరును పోలీసువారు అరెస్టుచేశారు. ఇన్సూర్‌కవరు అక్రమంగా తెరువబడి అందులో 150 రు కన్పించని కేసు సందర్భంలో ఈ అరెస్టు జరిగినది. పోలీసువారుయింకా దర్యాప్తుచేస్తున్నారు. వ్య. వి.

తిరుపతి సబ్ జైలులో ఖైదీ నిరశన వ్రతం

తిరుపతి, జూలై 18: మద్యనిషేధ ఉల్లంఘన నేరారోపణపై అరెస్టు కాబడి, తిరుపతి సబ్ జైలులో ఉన్న గోవిందా నంద అను వతిడు 14 తేదీ నుంచి నిరసనవ్రతం సాగిస్తున్నారు. తాను నిర్దోషినని, తన్ను అక్రమంగా అరెస్టు చేశారని, భావించి, యిందుకు అసమ్మతి నూచకంగా అతను నిరశన వ్రతం తలపెట్టినట్లు తెలుస్తున్నది. ఈ విషయం ఉన్నతాధికారులకు తెలుపబడింది.

విజయవాడ తపాలా సిబ్బంది సంసిద్ధత

విజయవాడ, జూలై 18. ఆలిండియా పోస్టుమెన్, లోయర్ గ్రేడ్ సిబ్బంది యూనియన్ శాఖలు, విజయవాడ శాఖవారు, యీ వారాంతమున, యిచట సమావేశమై, ఆగస్టు 5 వ తేదీన పమ్మె ప్రారంభంచాలని యూనియన్ కార్యవర్గంవారు చేసిన నిర్ణయాన్ని, ఏకగ్రీవంగా ఆమోదించారు. (పి. టి. ఐ.)

నిరుద్యోగ నివారణకు రోడ్డు పనుల మంజూరు

నెల్లూరుజిల్లాలో పనిలేకుండా ఉన్న వ్యవసాయకూలీలకు పనికల్పించిపోయపక్షమే నిమిత్తమై రోడ్డుపనులకు గాను ప్రభుత్వం నెల్లూరుజిల్లా బోర్డుకు రూ 1,19,000 లకు మించనిగ్రాంటును మద్రాసుప్రభుత్వం మంజూరుచేసింది. అలాగే కొయంబత్తూరు జిల్లాబోర్డు రూ 78,250 మంజూరు చేసింది.

కర్నూలు జిల్లా చతుర్థ వాల్మీకి సభ

షెడ్యూల్డు తరగతులకిచ్చే సౌకర్యాలు కావాలని విజ్ఞప్తి

ప్రభుత్వం దగ్గరకు రాయబారం వెళ్ళ నిర్ణయం

(స్వకీయ విలేఖరి)

కర్నూలు, జూలై 16: కర్నూలు జిల్లా చతుర్థ వాల్మీకి మహాసభ మొన్న ఆదివారం కర్నూలు హరిజన హాస్టలులో జిల్లా పనుకబడిన జాతుల సంఘ అధ్యక్షులగు శ్రీ యస్. శంకరయ్యగారి అధ్యక్షతన జరిగినది.

బళ్లారిజిల్లా ఆలూరు పంచాయితీ బోర్డు అధ్యక్షులును, ఆజిల్లా వాల్మీకి సంఘ కార్యనిర్వాహక సభ్యులునగు శ్రీ వీరప్ప గారు సమావేశమును ప్రారంభిస్తూ కర్నూలుజిల్లాలో నేగాక రాయలసీమ జిల్లాలలో అనేక వేల మంది వాల్మీకులు విద్యలేని కారణమున వెనుకబడి యుండి అనేక దురాచారములకు లోనైయున్నారు. గౌనవారి సంఘములోని వారికి విద్య అబ్బునట్లు చేయవలసిన భాగ్యతి ప్రతివారిపైనా ఉన్నదని చెప్పారు.

అధ్యక్షుడు తన ఉపన్యాసములో ప్రతివాల్మీకి తన సంఘమునకై పాటుపడవలెనని, సంఘీభావము లేనిచో వారి కార్యక్రమములు యీతీరుట కల్లయనియు కావ వారు దురాచారములను మూపుకొని విద్యా వాగరికతలు పెంపొందుటకు కృషి చేయవలెనని తర్వాతి యస్. వాగప్ప, యమ్. సుబ్బయ్యనాయుడు, యం. శేషన్న, వై. వి. సుబ్బయ్య, లక్ష్మయ్య, రామనాయుడు, యీ. వాగన్న, లోక్షి మొదలగువారు సంఘ శ్రేయస్సు దాని అభివృద్ధి మార్గములు గురించి ఉపన్యసించారు.

రాయలసీమ జిల్లాలోని వాల్మీకులను బోయలని పరిగణించి వారికి షెడ్యూల్డు జాతులకు యివ్వవలసిన సౌకర్యములు రాష్ట్ర ప్రభుత్వము యివ్వకుండా ఉన్నందున ప్రభుత్వం దగ్గరికి రాయబారము వెళ్ళుటకు తీర్మానించుచు యిందులకై ఒక ఉపసంఘమును యేర్పాటు చేశారు.

సంఘ అభివృద్ధికి గాను వన్నూరు వల్లపంజన్న నాయుడుగారు 116/- కోడుమూరు లాడ్డిపల్లి నాగప్ప నాయుడు రూ 116/- దూదకొండ వారప్పనాయుడు రూ 50/- పెద్దపాడు వాల్మీకి సంఘము రూ 30/- గోరంట్ల గ్రామ వాల్మీకి సంఘమువారు రూ 25/- విరాళాలు యిచ్చినట్లు సభలో ప్రకటింపబడెను.

రాబోయే సంవత్సరమునకు దూదకొండ వారప్పనాయుడు గారిని అధ్యక్షులుగాను, యం. శేషన్నగారిని కార్యదర్శిగను వై. వి. సుబ్బయ్య మరియు వి. లక్ష్మయ్యనాయుడు గార్లను సంయుక్త కార్యదర్శులుగా యెన్నుకొని కార్య నిర్వాహక వర్గమునకు కూడ 32 మందిని యెన్నుకొన్నారు.

'చౌక డిపోలద్వారా బియ్యం సప్లయి చేయాలి'

ప్రభుత్వానికి ఏలూరు పట్టణ కాంగ్రెసు అడ్‌హాక్ కమిటీ విజ్ఞప్తి

ఏలూరు, జూలై 18. ఈ పట్టణ కాంగ్రెసు అడ్‌హాక్ కమిటీ 18 వ తేదీ ఉదయం, శీర్లబ్రహ్మయ్యగారి అధ్యక్షతన సమావేశమై నూతన కార్యవర్గమునకు 21 మందిని సభ్యులుగా ఎన్నుకొన్నారు.

సుప్రసిద్ధ సంఘ సేవకులు, కలగర పిచ్చమ్మగారి మృతికి విచారం వెల్లడిస్తూ, ఆమె కుటుంబీకులకు పానుభూతి తెలుపుతూ తీర్మానం చేశారు.

అసెంబ్లీలో సభ్యుల విశ్వాసమును చూరగొన్న రాజాజీ మంత్రివర్గాన్ని అభినందించారు. ఆహార ధాన్యాలపై కంట్రోల్లు తొలగించిన ఫలితంగా, కొందరు వ్యాపారులు ధరలు విపరీతంగా పెంచుతున్నారని ప్రభుత్వం యీ సంగతిను త్రించి వెంటనే చౌకడిపోలద్వారా బియ్యం సప్లయి చేయించవలెనని విజ్ఞప్తిచేస్తూ తీర్మానించారు.

చక్కెర: బెల్లం

న్యూఢిల్లీ, జూలై 18: విగ్యుచ్ఛక్తితో నడిచే ఫాక్టరీలలో ఉత్పత్తి అవుతున్న ఖాండ్సారీ చక్కెరపై ఎక్సైజ్ సన్నును ప్రస్తుతానికి రద్దుచేయడానికి భారత ప్రభుత్వం నిశ్చయించింది. మార్కెటులో చక్కెరధరలు పెరగకుండామనే నిమిత్తం కంట్రోల్డ్ కోటాలోనుంచి 80 వేల టన్నుల చక్కెరను విడుదలచేయడానికి కూడా భారత ప్రభుత్వం నిశ్చయించింది.

1951-52 లో ఆ క్రిందటేడుకన్న బెల్లం 779,000 టన్నులు ఎక్కువ ఉత్పత్తి అయినట్లు అంచనా వేయబడింది; అనగా నిరుటికన్న ఈయేడు నూటికి 5 వంతులు ఎక్కువ ఉత్పత్తి అయింది. పోతే, ఈ యేడు చెరకు సాగుక్రిందవున్న భూమి విస్తీర్ణము కూడా నిరుటికన్న నూటికి 12.2 వంతులు హెచ్చుగుదలచూపింది. అంటే ఈ ఏడు నిరుటికన్న అదనంగా ఇంకో 515,000 ఎకరాలలో చెరకు పైరు చేయబడుతున్నది.

క్రీడారంగం:

హెల్సింకీ నగరంలో ఒలింపిక్ పోటీల ప్రారంభోత్సవం

భారతీయజట్టు కనబడగానే హర్షధ్వానాలు

హెల్సింకీ, జూలై 19: ఫిన్లాండు అధ్యక్షుడు డాక్టర్ జూహాపాసికి నేడు ఇక్కడ 15 వ ఒలింపిక్ పోటీలకు ప్రారంభోత్సవం జరిపారు. ఫిన్నిష్ ప్రజల చిరకాలవాంఛ ఈ నాటికి తీరింది. ప్రపంచంలోని అన్ని దేశాలనుంచీ వచ్చిన 70 వేల ప్రజతో ఒలింపిక్ స్టేడియం క్రిక్కిరిసి పోయింది. స్టేడియంలో కిక్కిరంతు అచ్చాదన లేదు. ఉరములు మెరుపులతో తుంపర పడడం ప్రారంభించి, అధ్యక్షుడు వచ్చేవరికి జల్లుగా మారినా ప్రజ అల్లాగే కూర్చొని వున్నారు.

అధ్యక్షుడు అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ సభ్యులతోకరచాలనం చేశారు. పెల్వారాజప్రముఖ్ సోదిరుడు రాజా యాదవీంద్రసింగ్ ఈ కమిటీలో భారతదేశ ప్రతినిధి.

పిమ్మట ఆటలలో పాల్గొనవున్న 60 దేశాల ఆటగాళ్ళు ఊరేగింపు ఆరంభమయింది. సంప్రదాయామ పారం గ్రేసు దేశస్థులు ముందూ, పోటీలు నిర్వహిస్తున్న ఫిన్లాండు దేశస్థులు చివరా వున్నారు. వీరిమధ్య ఆంగ్లేయాధ్యక్షుడు యమునానపరం చిఆయా దేశాల వారు వున్నారు. ప్రతి జట్టుకూ ముందు వారిదేశము వారో తెలిపే పలకం, ఆదేశపు పతాకం వున్నాయి.

భారతదేశ త్రివర్ణ పతాకాన్ని హాకీ సెంటర్ ఫార్వర్డ్ బలబీర్ సింగ్ పట్టుకొన్నారు. భారతీయ ఆటగాళ్ళు తెల్లని ఫ్లానల్ పంట్లాములు, తేతి నీలిరంగు జేజరుకోట్లూ, ఆదేరంగుతల గుడ్డలూ ధరించారు. వీరు కనిపించడంతోనే స్టేడియం అన్నిమూలల నుంచీ హర్షధ్వానాలు వినిపించాయి. ఇల్లా హర్షధ్వానాలు పొందిన మొదటి జట్టు భారతీయులదే. భారతీయజట్టు ముందు వరసలో తెల్ల పిల్కు పొల్వార్లు, కమీజులు, నీలిరంగు వెయిస్టుకోట్లు ధరించిన మేరీ డిసూజా, దారీసతీర్, నీలిమాఘోష్ నడిచారు.

పాకిస్తాన్ జట్టు తెల్లఫ్లానల్ పంట్లాములు, ఆకుపచ్చ బ్లేజరుకోట్లు, తెల్ల తలగుడ్డలూ ధరించారు.

ప్రేక్షకులు ప్రత్యేక ఆదారం పొందిన ఇతరజట్లు స్వీడన్, నార్వే, డెన్మార్క్, బ్రిటన్, రష్యా, అమెరికా, హాలెండు, యుగోస్లావియా, హంగరీ, రుమేనియా, జస్ట్లావేకియా కొరియా దేశాలవి.

అధ్యక్షుడు పాకానికి ఇండియా కాలమానం ప్రకారం సాయంత్రం 5.52 కి పోటీలను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. దానికిముందు ఆయన లాంఛనంగా వాలుగుభాషలలో కొద్దిసేపు ప్రసంగించారు. ఆయనకుముందు ఒలింపిక్ ఆర్గనైజింగ్ కమిటీ అధ్యక్షుడు ఇ. వాన్ ఫ్రెంకెల్ నాలుగు భాషలలో పోటీలలో పాల్గొనేవారికి స్వాగతం చెప్పారు.

ఇంగ్లండు చేతుల్లో ఇండియా ఓటమి

క్రికెట్ 3-వ టెస్టు ఫలితం

మాంచెస్టర్, జూలై 19: ఇంగ్లాండు ఇండియా టీములకు ఇక్కడ జరుగుతున్న క్రికెట్ 8 వ టెస్టులో 8 వ రోజైన నేడు ఇంగ్లాండు చేతుల్లో ఇండియా ఘోర పరాజయం పొందింది. గ్రేడ్ ట్రూమన్, టెస్టర్, లాల చాకచక్యంవల్ల ఇండియా టీము 3 గంటల 45 నిమిషాల్లో రెండుసార్లు ఔటుఅయి, ఒక ఇన్నింగ్సు 207 పరుగుల తేడాతో ఓడిపోయింది. ఇంగ్లాండు 3 టెస్టులూ వరుసగా గెలిచి రబ్బరు పొందింది.

ఈ ఉదయం ఇంగ్లాండు టీము మొదటి ఇన్నింగ్స్ స్కోరు 9 మందికి 347 పరుగులు చేసి డిక్లేరు చేశారు. ఇండియా టీము మొదటి ఇన్నింగ్సు ఆరంభించి 58 పరుగులకే అందరూ అవుటయారు. తర్వాత ఫాలోఆన్ చేసి మళ్లీ 82. పరుగులకే అందరూ అవుటయారు.

తమ్మరాజుపల్లెవద్ద బస్సు ప్రమాదం

ఒక స్త్రీ మరణం: 8 మందికి గాయాలు

కర్నూలు-నంద్యాలరోడ్డుపై సంఘటన

కర్నూలు, జూలై 18: కర్నూలు నంద్యాల రోడ్డుపై, కర్నూలుకు 20 మైళ్ళ దూరంలో తమ్మరాజుపల్లె గ్రామంవద్ద యీ మధ్యాహ్నం బస్సు ప్రమాదంలో ఒక స్త్రీ మరణించింది. ముగ్గురు స్త్రీలుసహా 8 మంది గాయపడ్డారు. ఈ ప్రమాదం విషయమై విచారించగా యిలా తెలిసింది.

కర్నూలునుండి నంద్యాలకు వెళ్లుతున్న బస్సు, స్టీరింగుచక్రం విరిగి అకస్మాత్తుగా డ్రైవరు అదుపుతప్పడం చేత, రోడ్డుప్రక్కన పడిపోయింది. బస్సులోని ప్రయాణీకులందరూ ఆ ఊపుకు క్రిందపడిపోయారు. తీవ్రంగా గాయపడ్డవారిని కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చారు.

బస్సు డ్రైవరును పొన్నాం పోలీసులు అరెస్టుచేసినట్లు తెలుస్తున్నది. (పి. టి. ఐ.)

రేడియో

మంగళవారం జూలై 22

విజయవాడ: ఉ॥ 7 నుంచి 7-15 మద్రాస్ బి వరె. 7-30 మద్రాస్ ఎ వరె. సు॥ 12-30 మద్రాసు బి వరె. 1 మద్రాసు ఎ వరె. 2 నుంచి 2-15 మద్రాసు బి వరె. పా॥ 4 మద్రాస్ బి వరె. 5-30 ఎస్. పి. భానుమతి 5-50 కోటి పల్లి ప్రకాశరావు వైలన్. 6-20 రికార్డులు. 6-30 నుంచి 7-15 మద్రాసు బి వరె. 7-30 సంగీత శిక్షణ. 7-45 క్లబ్ సెక్రటరీ రూపకం. రచన: కాళూరి భారద్వాజ. రా॥ 8 ఎస్. పి. భానుమతి. 8-30 కోనేటి ప్రకాశరావు వైలన్. 9-15 దిస్ సైడ్ ఆఫ్ ది ఎర్త్ ప్రా పి. మహాదేవన్ ఆంగ్ల ప్రసంగం.

హైదరాబాదు: ఉ॥ 7-15 ఎస్. పి. రామానుజాచారి. 8-15 గీత్, ఘజల్, బిరల్‌రావ్. 8-25 భ్యాత్ ఖైరవ్ బాబూరావ్ తోషీ. 8-40 సారంగి, ఫయాజ్ హుస్సేన్. 8-50 కవాలీ మహమ్మద్ యసీన్ పాడి. మ॥ 12-30 రికార్డులు. 1 నుంచి 1-30 రికార్డులు. పా॥ 6-15 కవాలీ, సారంగి, ఠుమ్రీ. 6-45 నుంచి 7-15 గ్రామసీమ. రా॥ 8-15 వీణా వున్నారు. పెద్దూరి కేశవస్వామి ప్రసంగం. 8-30 గీత్, ఘజల్, భ్యాత్ మాత సుంజ. 9-30 టి. వి. సుబ్రహ్మణ్య శాస్త్రి తమ్ము వరసింహదాస్ కృతులు.

మద్రాసు ఎ: ఉ॥ 7 స్వాగతం. 7-30 ఇ. రామచంద్ర చెట్టియార్. మ॥ 1-0 మహిళా మండలి. 1-30 కి. 1-50 కి. 2-10 మద్రాసు బి వరె. పా॥ 4-30 పాశ్చాత్య సంగీతం. 5-30 కి-వ టెస్ట్ క్రికెట్ మాచ్ పై వ్యాఖ్యానం ఇంగ్లీషు. 6-20 తిరువాడి వి. పి. రామచంద్రన్. 7 కి. 7-45 మద్రాసు ఎ వరె. బి. వరె. రా॥ 8-30 మూడవ టెస్ట్ వ్యాఖ్యానం ఇంగ్లీషు. 9-15 హిందీపాఠం. 10-15 క్రికెట్ టెస్ట్ వ్యాఖ్యానం.

మద్రాసు బి: ఉ॥ 7-15 కి. 7-30 మద్రాసు ఎ వరె. మ॥ 12 కార్మికుల కార్యక్రమం. 12-30 మాధ్యమిక పాఠశాల కార్యక్రమం. 1 కి. 1-40 కి. 2 పారంగి 2-15 ఉన్నత పాఠశాల విద్యార్థులకు. పా॥ 4 ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు. 4-30 మద్రాసు ఎ వరె. 5-30 టి. ఎస్. వారాయణ రావు వైలన్. 6-20 పాడువాళం శివన్ కృతులు. 6-30 నుంచి 7-15 గ్రామస్థుల కార్యక్రమం. 7-30 ఆయుర్వేదం ఆదంట లక్ష్మీపతి ప్రసంగం. 7-45 చిత్తూరు సుబ్రహ్మణ్య పిళ్లై. రా॥ 9-30 తిరునాలై వాయల్ శ్రీ వాధన్. 10 వాద్య సంగీతం.

సగంధర

స్విట్జర్లాండ్ దేశము నుండి దిగుమతి అయిన గడియారములలో సగముపైగా యిప్పటికే అమ్ముడుపోయినవి. (ఈ సుమారు సగమువరకు) తగ్గించివెయ్యగల అవకాశము రెండు వారము లంతర్వాత లభించదు. 15, 17 జ్యాయుల్సుగల గడియారములు అన్నియు 3 సంవత్సరాల గ్యారంటీ. మిగిలినవి 1 సంవత్సరం గ్యారంటీ. ప్రతి గడియారముతో గ్యారంటీ వర్తింపచేటి. అందమైన స్ట్రాప్, వెల్‌వెట్ పెట్టె, ఉచితముగా పంపబడును ప్యాకింగు, పోస్టేజి, అమ్మకపుపన్ను కంపెనీయే భరించును. పరుకులు వి. పి. పి. ద్వారాకూడా పంపబడును.

ఉచితము మంది దువ్వెన అమర్చబడిన ఒక అమెరికాదేశపు ప్లాస్టిక్ మనీపర్సు - కుట్టులేనిది మరియు కొత్త సంవత్సరపు కాలెండరు ప్రతి గడియారంతోను ఉచితంగా వస్తుయిచేయబడును.

తిరిగిపు ధరల వివరములు :-



వాలర్ (లూప్, లెదియం పైజా 10.1/2				హ్యాల్ సుండెటి పైజా 9.8/4			
నం.			రు.	నం.			రు.
1	గ్రాం స్టీరింగ్	15 జ్యాయుల్సు	49	21	డైమండ్ గ్రూవ్ కేసు	4 జ్యాయుల్సు	33
2	రోల్‌గోల్డ